

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 06 | సంచిక 150 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 27, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# పెద్దాయన యాదిలో..
# పోరుగడ్డ



ఓరుగల్లు సెంటిమెంటు కలిసొచ్చేనా..

రాష్ట్ర సాధనలో రాజీ పడని యుద్ధనౌక కేసీఆర్

ప్రపంచంలోనే అత్యంత పరిజ్ఞానం కలిగిన రాజకీయ నాయకులలో కేసీఆర్ ముఖ్యులు

అధికారం పోయిన ఆకాశమంత హుందాతనాన్ని ప్రదర్శిస్తున్నారూ..

ప్రతిపక్షాల ప్రభుత్వాలను సైతం అభినందించే మనస్తత్వం కలిగిన నేత

మోడీని ఢీ కొట్టిన మొనగాడు కేసీఆర్ ఒక్కడే

చరిత్ర ఉద్యమాలకు తెరలేపిన రాజకీయ నాయకుడు

కెసిఆర్ రాజకీయ ప్రస్తానానికి.... రాజకీయ జీవితానికి ఒక చరిత్ర ఉంది

ఉద్యమ గడ్డ అంటే ఎవరికైనా ఊపిరి లాంటిదే..

ఏ పార్టీకైనా గడ్డుకాలంలో పునాదులు వేయగల ఏకైక నేల ఓరుగల్లు ఒక్కటే

బీఆర్ఎస్ పార్టీని లేకుండా చేయాలని కుట్రలు పన్నితే కెసిఆర్ రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు

వరంగల్ బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి,వినయభాస్కర్ జన్మ ధన్యం : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా ఓరుగల్లు జిల్లాకు ఎంతటి చరిష్మా ఉందో అధికారంలో ఉన్న పార్టీలకు అధికారం కోల్పోయిన పార్టీలకు గుండెకాయల నిలుస్తూ ఎల్లప్పుడు గుర్తుండిపోయేలా ఉద్యమాలను నేర్పించగల నేలగా ఓరుగల్లు జిల్లా చరిత్రలోకెక్కిందని డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు. రాజకీయాలు.... నాటకీయాలుగా మారిపోయిన నేటి దినాల్లో రాజకీయ అధికారం కోసం,రాజకీయ స్వలాభం కోసం,రాజకీయ సౌలభ్యం కోసం,రాజకీయ పదవుల కోసం,ఎనలేని కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతూ అధికారం దక్కించుకునే విధంగా కొనసాగించబడుతున్న దేశ రాజకీయాల ఎన్నికల నియమావళి విధానాన్ని భారతదేశమే కాకుండా ప్రపంచ దేశాలు కూడా గుర్తిస్తున్నాయన్నారు.వృద్ధాప్య - మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## అమెరికా కోసమే దశాబ్దాలుగా ఈ దరిద్రపు పని

3



## సింధూ జలాలు అడ్డుకోవడం యుద్ధప్రకటనే

పహల్గామ్ దారుణ దాడి తర్వాత భారత ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యల నేపథ్యంలో మరో గత్యంతరం లేని పరిస్థితుల్లో తాము ప్రతిస్పందించాలని పాకిస్తాన్ నిర్ణయించింది. దీంతో పాక్ భద్రతా వ్యవహారాల అత్యున్నత కమిటీ గురువారం సమావేశమై గంటల తరబడి చర్చించి భారతదేశంతో ప్రస్తుతం ఉన్న సిమ్లా ఒప్పందంతో సహా అన్న ఒప్పందాలనూ ప్రస్తుతానికి రద్దుచేసుకోవాలని నిర్ణయించింది. భారతదేశం పాకిస్తానీ పౌరులకు అన్ని వీసాలను రద్దు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఇస్లామాబాద్ కూడా సార్క్ వీసా మినహాయింపు పథకం కింద భారతీయులకు జారీ చేసిన పర్మిట్లను నిలిపివేయాలని నిర్ణయించింది. హైకమిషన్ లోని భారత దౌత్య సిబ్బంది సంఖ్యను 30కి కుదించాలని నిర్ణయించింది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలన్న భారత నిర్ణయాన్ని మాత్రం పాకిస్తాన్ జీర్ణించుకోలేకపోయింది. దీనిని చావుదెబ్బగా భావించిన ఇస్లామాబాద్ మరో గత్యంతరం లోని పరిస్థితుల్లో ఈ ఒప్పందం ప్రకారం పాక్ కు నీటి ప్రవాహాన్ని నిలిపివేయడం నదీజలాల హక్కుల అతిక్రమణగా పేర్కొంది. దీనిని యుద్ధ చర్య గా పరిగణిస్తున్నట్లు పేర్కొంది. దీనిపై నేషనల్ పవర్ స్పెక్ట్రం స్పందిస్తుందని మాత్రం పేర్కొంది. పాక్ లో ప్రవహించే సింధు, జీలం, చీనాబ్.. జలాలు పారకపోతే.. సగం దేశం ఎడారిగా తయారవుతుంది. కోట్లాది మంది పై దీని ప్రభావం పడుతుంది. ఇప్పటికే పాకిస్తాన్ లో తీవ్రమైన నిటి కొరత ఉంది. భారత్ అశనిపాతం వంటి నిర్ణయంతో పాకిస్తాన్ కు చావుదెబ్బ తప్పదు. కానీ, పాకిస్తాన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించింది. సిమ్లాతో సహా అన్ని ద్వైపాక్షిక ఒప్పందాల నిలిపివేత పాకిస్తాన్ హక్కుగా పేర్కొంది.



## సారు 'స్టైలే' వేరు

6

సార్ తలుచుకుంటే సాధించినది ఏదీ లేదు

పేరుకే 100శాతం దివ్యాంగుడు.... సాహసంలో మాత్రం సాటిలేని మొనగాడు

ఒంటరి సాహసం చేయడం సార్ కు వెన్నుతో పెట్టిన విద్య

పరిశోధనలో వారం రోజులపాటు నిర్వహించిన తరగతులు అమోఘం

పరిశోధన అభివృద్ధిని విశ్వవిద్యాలయానికి కండ్లకు అద్దినట్టు చూపించారు

సారు మామూలు దివ్యాంగుడే.... సారు సాహసాలు ఊహకందవు

పరిశోధ,నా శిక్షణ తరగతుల నిర్వహణ పట్ల ఆచార్య పిఎసార్ ను అభినందించిన రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం

## పాక్ ప్రధాని మాటలకు విలువ లేదు

తొలుత పలహ్‌గాం ఘటనను పట్టించుకోలేదు

కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా విమర్శలు

**శ్రీనగర్,ఏప్రిల్26(జై భీమ్ న్యూస్):**

హల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడిపై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆ పాశవిక ఘటనను తొలుత పాకిస్థాన్ తోసిపుచ్చిందని, భారత్‌పైనే నిందలు వేసిన విషయాన్ని గుర్తుచేస్తూ విమర్శలు గుప్పించారు. పహల్గాంలో జరిగిన ఘటనను కనీసం వాళ్లు గుర్తించలేదు. ఆ ఘటన వెనక భారత్ ఉందని మొదట ఆరోపించారు. మనపై ఆరోపణలు చేయడంలో ముందుండే వాళ్లకు ఇప్పుడేమీ చెప్పలేం. వారి ప్రకటనలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వాలను కోవడం లేదు. దురదృష్టకరమైన ఆ ఘటన జరిగి ఉండాల్సింది కాదని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వాలోని మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న ప్రధాని షెహబాజ్ షరీఫ్.. తాజా ఉద్రిక్తతలపై స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ పేర్కొనడంపై జమ్మూ కశ్మీర్ సీఎం విమర్శలు గుప్పించారు.



## అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ

నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం

పెట్టుబడులను ఆకర్శించేలా కార్యక్రమాలు

భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్ 26(జై భీమ్ న్యూస్) :**

సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు-రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం (మిగతా 2వ పేజీలో..)

## వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు: డిజిపి

**అమరావతి,ఏప్రిల్26(జై భీమ్ న్యూస్):**

ప్రస్తుత పరిస్థితుల్లో తప్పు వార్తలు ప్రచారం చేసినా, ప్రకటనలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా హెచ్చరించారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో 'భారత ప్రభుత్వం అత్యవసర భద్రతా సలహా' పేరుతో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు ప్రచారం చేయడంపై ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికల పేరుతో కొందరు వదంతులు వ్యాప్తి చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను హై-అలర్ట్ జోన్లుగా ప్రకటించినట్లు- తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. హై- అలర్ట్ జోన్ల గురించి భారత ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వంగానీ ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు. ఈ తరహా వార్తలను ఎవరూ నమ్మవద్దని.. వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా ఫేక్ న్యూస్ ప్రచారం జరుగుతోందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాంటి వదంతులను ప్రజలు నమ్మవద్దు అని సూచించారు.. ఇక, వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సామాన్యుడి ఆయుధంగా

# పెద్దాయన 'యాదిలో' పోరుగడ్డ

మొదటి పేజీ తరువాయి


దశలో కేసీఆర్ లాంటి మహా నాయకుడు అధికారం కోల్పోయినప్పటికిని తన హుందాతనంలో రాజకీయ ప్రస్తానాన్ని కొనసాగిస్తుండడం తన గొప్పతనంలా భావించాలన్నారు.టీవీ9 ఇంటర్వ్యూలో కాంగ్రెస్ ప్రభుత్వం గురించి కెసిఆర్ కు ప్రశ్నసందించబడగా సీఎం రేవంత్ రెడ్డి గూర్చి స్వతహాగా ప్రస్తావిస్తూ చిన్న వయసులో తెలంగాణ ప్రజలు పెద్ద పదవిని కట్టబెట్టారని రాగద్వేషాలకు పోకుండా దండిగా పాలించి మంచి పరిపాలన చేసి ప్రజలకు మంచి చేసి ప్రజల మేలు కోరుకొని ప్రజలచే మెప్పు పొందాలని దీవించిన విధానం ఏదైతే ఉందో తన గొప్పతనానికి నిదర్శనం అన్నారు.రాజకీయం అన్నాక అధికారం అనేది ఎవరికీ శాశ్వతం కాదని అలాంటి రాజకీయ ఒత్తిళ్లను,అధికార పదవులను,అధికారాలు కోల్పోవడం లాంటి గడ్డు పరిస్థితిలను,కేసీఆర్ లాంటి నాయకుడు అనుభవించినంతగా దేశంలోనే ఏ నాయకుడు అనుభవించి ఉండలేరనేది గర్వంగా చెప్పగలమన్నారు.2001లో టిఆర్ఎస్ పార్టీని స్థాపించిన కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు జీవన్మరణ పోరాటాన్ని కొనసాగించిన ఉద్యమ రాజకీయ నేతగా తన పార్టీ ప్రస్థానాన్ని ఉమ్మడి రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని బలమైన స్థాయిలో కొనసాగించి నిలదొక్కుకోగలిగినాడంటే తన విశ్వాసం ఎంత గొప్పదో అర్థం చేసుకోవాలన్నారు.సొంత పార్టీ నాయకులే పార్టీలు మారుతున్న సందర్భంలో మొక్కవోని విశ్వాసంతో పార్టీని ముందుకు నడిపిన చరిత్ర కలిగిన నాయకుడిగా గుర్తింపు సంపాదించుకున్నారన్నారు. జాతీయస్థాయి పార్టీలను ఢీకొంటూ ఎప్పటికప్పుడు రాజకీయ ప్రణాళికలను సిద్ధం చేసుకుని నిర్మాణాత్మక రూపంలో బలపరచగలడంలో నిష్ణాతులుగా పేరుపొందిన నాయకునిగా గుర్తింపు సంపాదించుకున్నాడన్నారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చాక 25 అసెంబ్లీ స్థానాలు గెలిచాక సంవత్సరంలో కాలం పాటు తిరగకముందే 16 మంది ఎమ్మెల్యేలు పార్టీలు మారడంతో కేంద్ర మంత్రి పదవులను గరికపోతుతో సమానంగా పారేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని అందుకున్నారన్నారు. నాడు తెలంగాణ ఇస్తామని అగల్బాల్ పలికిన పార్టీలు టిఆర్ఎస్ పార్టీని పూర్తిగా పతనం చేయాలనుకునే కుట్రలను పన్నినప్పుడు వాటన్నిటిని సూక్ష్మంగా పసిగట్టిన గులాబీ బాస్ తిరిగి వ్యక్తిగత పోరాటానికి సిద్ధపడ్డాడే తప్ప దివంగత నేత వైఎస్సార్ లాంటి బలమైన రాజకీయ నాయకునికి ఎక్కడ తలుగ్గలేదన్నారు. 2009 ఎన్నికల్లో కూటమితో పొత్తు పెట్టుకున్నప్పటికిని వైయస్సార్ చరిష్మా ముందు కూటమి ఓటమిపాలవ్వక తప్పలేదన్నారు. అప్పుడు గెలిచిన 11 సీట్లలో మరికొన్ని సీట్లను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే లాగేసుకుందన్నారు. వైయస్సార్ అకాల మరణంతో ఒక్కసారిగా ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమం 2009లోనే స్థాపించబడిందన్నారు. కేవలం ఇద్దరే ఇద్దరు ఎంపీలతో పార్లమెంటు దద్దరిల్లేలా మొత్తుకుంటూ తెలంగాణ గలాన్ని వినిపించడానికి కేసీఆర్ చేసిన కృషి ఎవ్వరం మరువలేమన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జానారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్య కోదండరాం, నేతృత్వంలో తెలంగాణ రాజకీయ జేఏసీని నిర్మించి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని బలంగా ముందుకు తీసుకుపోగలిగినారన్నారు. అనేక ఉద్యమ ప్రస్థానాల తదనంతరం 1200 మంది విద్యార్థులు బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం నిర్మించబడగా అనవాహిక కారణాలతో కాంగ్రెస్ పార్టీతో పొత్తు కుదురచవడకపోవడంతో రాష్ట్ర పార్టీగా ఒంటరిగానే పోటీ చేసి అధికారంలోనికి వచ్చారన్నారు. కెసిఆర్ మొదటిసారి అధికారంలోనికి రావడానికి నాడు ప్రకాష్ రెడ్డి పేట బహిరంగ సభలో కిక్కిరిసిన జనాంగంతో కేసీఆర్ సభ నిర్వహించి ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో గణనీయంగా నిలిచిపోయేలాగా చేశారన్నారు. నేడు ఎల్కతుర్తి మహాసభతో టీఆర్ఎస్ శ్రేణుల్లో మళ్లీ నూతన ఉత్తేజం నింపడానికి గులాబీ బాసు రంగం సిద్ధం చేసినట్లు భీఆర్ఎస్ నాయకులు గర్వపడుతున్నారన్నారు. మొదటి దఫా రాజకీయంలో అధికారంలో ఉన్న గులాబీ బాస్ 92 లక్షల తెల్ల రేషన్ కార్డులను తెలంగాణ వ్యాప్తంగా మంజూరు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల భారంగా పెరిగినప్పటికిని ఉద్యోగ నియామకాలు మినహాయిస్తే కులాల వారిగా ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధికి పెద్దపీటవేశారన్నారు. రెండవ దఫా అధికారంలో ప్రాంతీయ పార్టీయైన భీఆర్ఎస్ పార్టీపై జాతీయ పార్టీగా ఎదుగుదలను ప్రారంభించి కొనసాగిస్తున్న సందర్భంలో జాతీయ పార్టీలన్నీ ఏకమై ఒక్కసారిగా టిఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడి కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డాయన్నారు. ఎలాగైనా భీఆర్ఎస్ పార్టీని ఓడించకపోతే దేశస్థాయిలో కేసీఆర్ ప్రావీణ్యత పెరిగి థర్డ్ ఫ్రంట్ కూటమికి అవకాశాలు సంభవిస్తున్నాయని భావించిన కేంద్ర రాజకీయ పార్టీ నాయకులు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి లాంటి పోరాట యోధున్నీ రంగంలోకి దింపి కేసిఆర్ కు దీటుగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునే విధంగా పోరాటాలు చేశారన్నారు. రాజకీయ ఎత్తు పల్లాలలో అధికారాలు పొందుకోవడం, అధికారాలు కోల్పోవడం సర్వసాధారణమైనప్పటికీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ప్రజా నాయకుడైన అధికారాన్ని ఎంతవరకు ఆస్వాదించి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా రాజకీయ జీవితాన్ని ఆస్వాదిస్తారో దాన్నే పరిగణలోకి తీసుకొని రాజకీయ నాయకుని రాజకీయ ప్రస్థానాన్ని చరిష్మాగా గుర్తించగలమన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీనీ డి అంటే డి అంటూ ఢీ కొట్టిన మొనగాళ్లలో కేవలం కేసీఆర్ ఒక్కరే నన్న సంగతి ప్రపంచానికి మొత్తం తెలుసన్నారు. తన కూతురును అక్రమ లిక్కర్ కేసులో ఇరికించి జైలుకు పంపించి మానసికంగా వేధించినప్పటికిని మోడీకి లొంగకపోవడం కేసీఆర్ గొప్పతనం అన్నారు. అధికారం ఉంటే ఉంటుంది పోతే పోతుంది పదవులు ఉంటే ఉంటాయి. పోతే పోతాయి కానీ రాజకీయ చివరి దశలో చరిత్రకారుని గానే వైతోలగాలి గాని చరిత్ర హీనుడిగా మిగిలిపోవద్దనే ఒక్క కారణం చేత నేటికీ తన రాజకీయ హుందాతనాన్ని కాపాడుకుంటూ కొనసాగిస్తున్నారు. కేసిఆర్ ను నచ్చినవాళ్లు హీరో లాగా నచ్చని వాళ్ళు వేరేలా అభివర్ణించుకోవచ్చు ఏమోగానీ ప్రపంచ పరిజ్ఞానం కలిగిన రాజకీయ నాయకులలో కేసీఆర్ లాంటి నాయకుడు ప్రథమ స్థానాల్లో ఉంటారన్నది ఎవరు నమ్మిన ఎవరు నమ్మకపోయినా నగ్నసత్యం లాంటిదన్నారు.

అంశపర్యంపరంగా ఎంతటి విషయసూచికనైన అనర్గళంగా మాట్లాడగల పరిజ్ఞానవంతమైన రాజకీయాన్ని ప్రదర్శించిన కెసిఆర్ సార్ లాంటి మహానేత మల్లొకసారి మన పోరుగల్లులో లక్షలాది మంది తరపున గళం విప్పబోతున్నాడని గులాబీ శ్రేణులు సభ వద్ద సంబరాలు జరుపుకోబోతున్నారన్నారు. ఉద్యమ గడ్డ అంటే ఎవరికైనా ఊపిరి లాంటిది అంటూ నాడు తెలంగాణ మలిదశ ఉద్యమంలో సిద్దిపేటలో అరెస్ట్ ఐన కెసిఆర్ ను కాపాడుకోవడానికి మొట్టమొదటగా ఉవ్వెత్తున ఉద్యమాన్ని ప్రారంభించి కొనసాగించిన కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థుల పోరును ఎప్పటికీ నెమరు వేసుకోగలమన్నారు. అధికార పదవులను అరగోటితో సమానంగా చూసిన రాజకీయ నాయకులలో కెసిఆర్ ఒక్కడే గొప్పోడన్నారు. కెసిఆర్ అంటే ఉద్యమం...ఉద్యమం అంటే కెసిఆర్ అనే స్థాయికి తెలంగాణ రాష్ట్ర చరిత్రను ముందుకు నడిపించగలిగారన్నారు. ప్రతిపక్ష పాలకులను కూడా దీవిస్తూ, అభినందిస్తూ మెచ్చుకునే మనసున్న మహారాజు కేసీఆర్ అన్నారు. కెసిఆర్ లాంటి ఉద్యమ నేతను, రాజకీయ నేతను, మాజీ ముఖ్యమంత్రిని,తను కొనసాగించిన జీవనశైలి జీవన విధానాన్ని ఎవరితోను పోల్చలేమన్నారు. అనర్గళమైన భాషా ప్రావీణ్యతకు అతీతుడుగా తన రాజకీయ జీవితాన్ని సాఫల్యం చేసుకున్న కెసిఆర్ మల్లొకసారి ఓరుగల్లు గడ్డ ఎల్కతుర్తి టిఆర్ఎస్ మహాగర్జన సభలో గర్జించబోతున్నాడు అంటూ టిఆర్ఎస్ శ్రేణులు గర్వపడుతున్నారన్నారు. రాజకీయ నాయకులు అన్నాక మంచి చెడులు అన్నీ ఉంటాయని తెలుపుతూ కేసీఆర్ లాంటి రాజకీయ నాయకుడు కొనసాగించిన జీవితాన్ని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఏ రాజకీయ నేతలు కొనసాగించలేరనేది ప్రధానంగా భావించాల్సి ఉంటుందని కెసిఆర్ లాంటి ప్రజానాయకున్ని చాలా అరుదుగా చూస్తామన్నారు. దానికి భిన్నంగా 16 నెలల కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడుతూ అభివృద్ధిని తట్టుకోలేక ,ఓర్వలేక, టిఆర్ఎస్ నాయకులు అడ్డుపడుతున్నారని ప్రభుత్వ పాలకులు ఎల్కతుర్తి బహిరంగ సభను ఉద్దేశిస్తూ తీవ్రంగా విమర్శిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుండగా ఎల్కతుర్తి బహిరంగ సభలో కెసిఆర్ మాట్లాడబోయే స్పీచ్ పైనే మూడున్నర కోట్ల మంది తెలంగాణ ప్రజలు ఆతృతంగా ఎదురుచూస్తున్నారన్నారు. ఏది ఏమైనా బాపు వాయిస్ లో గంభీర్యం, బాపు వాయిస్ లో గట్టితనం, బాపు వాయిస్ లో మెరుపుతనం ,బాపు వాయిస్ లో విమర్శలు, బాబు వాయిస్ లో దేశ రాజకీయాల అలజడుల పట్ల జరుగుతున్న స్థితిగతులను ఒక్కసారైనా వినాలని ఇటు రాష్ట్ర ప్రజలు, అటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు ఆతృతంగా ఎదురు చూస్తున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీకి గుండెకాయ లాంటి కెసిఆర్ వాయిస్ వినడానికి తండోపతండాలుగా జనం రాబోతున్నారంటూ సభ నిర్వాహకులు దాస్యం వినయ్ భాస్కర్ పెద్ది సుదర్శన్ రెడ్డి ఒడితల సతీష్ బాబు , హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డిలు లాంటి ముఖ్య నేతలతో పాటు టిఆర్ఎస్ యువజన నేతలు ఇతర టిఆర్ఎస్ నేతలు బలమైన విశ్వాసంతో తెలియజేస్తున్నారన్నారు.



# అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన





మొదటి పేజీ తరువాయి..

పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం-వైవిధ్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టు-కున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు- రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు-ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు.తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టు-బడులు తెచ్చాం.. మహిళలను కోటీ-శ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టు-కున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళ్తున్నాం..ఆర్టీసీలో మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పరిధి పెంచాం.. ఏడాదిలో రూ. 1000 కోట్లు- ఖర్చు చేశాం.. మూసి నదిని పునరుజ్జీవం చేసేందుకు కృషి చేస్తున్నాం.. మూసి పెద్ద ఎట్రాక్షన్ కాబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

## మేథా పాట్కర్ అరెస్టు, విడుదల



న్యూఢిల్లీ : సామాజిక కార్యకర్త మేథా పాట్కర్‌ను శుక్రవారం ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా వున్న వి.కె.సక్సేనా 24ఏళ్ల క్రితం దాఖలు చేసిన ఒక పరువు నష్టం కేసులో ఏప్రిల్ 23న సాకేత్ కోర్టు మేధా పాట్కర్‌కు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. దీంతో శుక్రవారం ఉదయం ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టు ఆదేశాల మేరకు రూ. లక్ష జరిమానా చెల్లించడంతో సాయంత్రం 4:30 గంటలకు మేథా పాట్కర్ విడుదలయ్యారు. 2000 సంవత్సరంలో వి.కె.సక్సేనా దాఖలు చేసిన పరువునష్టం కేసులో మేథాపాట్కర్‌ను గతేడాది జులైలో దోషిగా నిర్ధారించారు. అనంతరం ఆమె ప్రొబేషన్‌పై విడుదలయ్యారు. ఈ నెల 8న జరిగిన ఈ కేసు విచారణలో మేథాప్కాటర్ 23వ తేదీన కోర్టుకు హాజరుకావాలని, ప్రొబేషన్ బాండ్లు, రూ.లక్ష జరిమానా చెల్లించాలని ఆదేశించారు. 70 ఏళ్ల మేథాపాట్కర్ ఆ రోజున కోర్టుకు హాజరుకాలేకపోయారు. దీంతో జడ్జి పాట్కర్‌కు నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేశారు. తదుపరి విచారణ మే 3వ తేదీ నాటికి మేథాపాట్కర్ తమ ఆదేశాలను పాటించాలని జడ్జి స్పష్టం చేశారు. నర్మదా బచావో ఉద్యమం సమయంలో గుజరాజ్‌లో ఒక ఎన్‌జిఓకు సక్సెనా చీఫ్‌గా ఉన్నారు. ఆ సమయంలో తన పరువుకు నష్టం కలిగించే విధంగా మేథాపాట్కర్ వ్యాఖ్యలు చేశారని సక్సేనా ఈ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. హైకోర్టులో అప్పీలు పెండింగ్‌లో ఉన్నందున విచారణను వాయిదా వేయాలని కోరుతూ మేథాపాట్కర్ తరపు న్యాయవాది అంతకుముందు ఒక దరఖాస్తును దాఖలు చేశారు. కోర్టు ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

## యుజిసితో కేంద్రం రాజకీయం

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు దేశంలోని విద్యా వ్యవస్థతో రాజకీయాలు చేస్తున్నది. ఉన్నత విద్యను నియంత్రించే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ద్వారా తన ఎజెండాను అమలు చేస్తున్నది. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్య అనే అంశంపై రాష్ట్రాల స్వయంప్రతిపత్తికి విఘాతం కలిగిస్తూ.. సమాఖ్య విధానాన్ని తొక్కి పెడుతున్నది. విద్య కాషాయీకరణే లక్ష్యంగా పావులు కదుపుతున్నది. రాజకీయ అనుబంధ వ్యక్తులు విశ్వవిద్యాల యాలను నియంత్రించేలా కేంద్రం నిర్ణయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో యుజిసి ముసాయిదా నిబంధనలు, 2025పై తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. కేంద్రంలోని మోడీ సర్కారు తీరుపై విద్యావేత్తలు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యాస్వేచ్ఛ విషయంలో విశ్వవిద్యాలయాలు, వాటి సంబంధిత విభాగాలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. "సంస్కరణ అనే ముసుగుతో కేంద్రం మాత్రం అతిగా జోక్యం చేసుకుంటున్నది. ఉన్నత విద్యా వ్యవస్థను క్రమపద్ధతిలో కూల్చివేస్తున్నది. స్వయంప్రతిపత్తి ప్రశ్నార్థకం కావటంతో విశ్వవిద్యాలయాలు తిరోగమన బాట పడుతున్నాయి. ఉన్నత విద్యపై కేంద్రీకృత నియంత్రణ కోసం మోడీ సర్కారు ప్రయత్నిస్తున్నది. సమాఖ్య నిర్మాణాన్ని గౌరవించటానికి ఏ మాత్రమూ ఇష్టపడటం లేదు. సంస్కరణల పేరుతో సమాఖ్యవాదాన్ని పలుచన చేస్తున్నది" అని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బిఒఎం లాభాల్లో 23 శాతం వృద్ధి

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 23 శాతం వృద్ధితో రూ.1493 కోట్ల నికర లాభాలు సాధించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా కీలక ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలు నమోదు చేసినట్లు పేర్కొంది. పూణె కేంద్రంగా పని చేస్తోన్న ఈ బ్యాంక్ ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.1,218 కోట్ల లాభాలు ప్రకటించింది. గడిచిన క్యూ4లో బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.7,711 కోట్లకు పెరిగినట్లు రెగ్యులేటరీ సంస్థలకు బిఒఎం సమాచారం ఇచ్చింది. 2023-24 ఇదే క్యూ4లో 6,488 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఇదే సమయం నాటికి 1.88 శాతంగా ఉన్న బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు.. గడిచిన మార్చి ముగింపు నాటికి 1.74 శాతానికి పరిమితమయ్యాయి. నికర ఎన్‌పిఎలు ఏకంగా 0.25 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గిపోయాయి. వచ్చే ఐదేళ్లలో కొత్తగా 1,000 శాఖలను తెరువాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ప్రతీ ఏడాది సగటున 200-220 శాఖలను ఏర్పాటు చేయాలని నిర్దేశించుకుంది.

## స్టీల్ రీబార్‌కు ప్రత్యామ్నాయంగా జిఎఫ్‌ఆర్‌పి రీబార్

మౌలిక సదుపాయాల రంగంలోని ప్రముఖ ఎలెక్ట్రిక్ బస్సుల తయారీ సంస్థ ఒలెక్ట్రా కీలకమైన సాంకేతిక పురోగతిని సాధించినట్లు ప్రకటించింది. కాంక్రీట్‌లో వినియోగించే స్టీల్ రీబార్‌కు ప్రత్యామ్నాయంగా అత్యాధునిక గ్లాస్ ఫైబర్ రీఇన్‌ఫోర్ట్స్ పాలిమర్ రీబార్ (జిఎఫ్‌ఆర్‌పి)ని అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. హైదరాబాద్‌లో జరుగుతున్న మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) వార్షిక బడ్జెట్ సమావేశాల్లో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణారెడ్డి శుక్రవారం జిఎఫ్‌ఆర్‌పి రీబార్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా సిఎండి కెవి ప్రదీప్, మెఘా గ్రూప్ డైరెక్టర్లు సిహెచ్ సుబ్బయ్య, బి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు సాంప్రదాయ ఉక్కుతో పోల్చితే ఒలెక్ట్రా ఎఫ్‌ఆర్‌పి రీబార్ గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుందని కెవి ప్రదీప్ తెలిపారు. ఇది సాంప్రదాయ ఉక్కు కన్నా దాదాపు రెట్టింపు బలం కలిగి ఉంటుంద న్నారు. ఉక్కు కన్నా నాలుగు రెట్లు తేలికగా ఉంటుందన్నారు. ఈ విప్లవాత్మక ఉత్పత్తిని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నిర్మాణ రంగంలో ఒలెక్ట్రా అధికారిక ప్రవేశాన్ని ఇది సూచిస్తుందన్నారు. దీనిని ఇండిస్టియల్ ఫ్లోరింగ్, పేవ్‌మెంట్లు , వంతెన డెక్‌లు, ప్రీకాస్ట్ నిర్మాణాల్లో వినియోగించవచ్చన్నారు.




## సంపాదకీయం

# వివాదాస్పదమవుతున్న గవర్నర్ వ్యవస్థ

దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాధినేతలూ వర్సెస్ రాజ్యాంగాధినేతల మధ్య ఘర్షణ వాతావరణం రోజురోజుకు చర్చనీయాంశం అవుతోంది. రాష్ట్రాల్లో గవర్నర్ వర్సెస్ గవర్నమెంట్ మధ్య దూరం మరింత పెరుగుతోంది. కేంద్ర, రాష్ట్రాల్లో విభిన్న ప్రభుత్వాలున్నప్పుడు ఈ ఘర్షణ అనివార్యమవుతోంది. అధికారాల విషయంలో ఎప్పుడూ ఏదో ఒక అలజడి జరుగుతూనే ఉంది. తరుచూ ఏవో ఒక ప్రకంపనలు చెలరేగుతూనే ఉన్నాయి. కేరళ, తమిళనాడు ఇలా ఒక్కోరాష్ట్రంలో గవర్నర్ వ్యవస్థ వివాదం అవడంతో దేశవ్యాప్తంగా చర్చనడుస్తోంది. రాష్ట్రాలలో గవర్నర్లు, నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీతో సహా కేంద్ర భూభాగాల్లో లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా అడ్మినిస్ట్రేటర్ ఉన్నారు. గవర్నర్ నామమాత్రపు అధిపతిగా వ్యవహరిస్తారు, అయితే నిజమైన అధికారం రాష్ట్రాలలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వారి మంత్రి మండలిపై, కేంద్ర పాలిత ప్రాంతాల్లో లెఫ్టినెంట్ గవర్నర్ లేదా అడ్మినిస్ట్రేటర్ వద్ద ఉంటుంది. ఢిల్లీ, పుదుచ్చేరి మినహా గవర్నర్ ఒక ముఖ్యమంత్రి నేతత్వంలోని మంత్రుల మండలితో అధికారాన్ని పంచుకుంటారు. ఆర్టికల్ 153 ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఓ గవర్నర్ అవసరం. గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లను ఐదేళ్ల కాలానికి భారత రాష్ట్రపతి నియమిస్తారు. ఆర్టికల్ 154 ప్రకారం రాష్ట్ర గవర్నర్‌కి కార్యనిర్వాహక అధికారం ఉంటుంది. పరోక్షంగా అధికారుల ద్వారా పరిపాలన చేయవచ్చనేది దీనర్థం. అయితే గవర్నర్ వ్యవస్థ అనేది స్వాతంత్ర్యానికి పూర్వం అంటే బ్రిటీష్ పాలన నుండే ఉన్నది. అప్పట్లో వైశ్రాయ్ కీలకమైన పదవి. గవర్నర్ కేవలం కార్యనిర్వాహక అధిపతి. బ్రిటీష్ చట్టాలకు అనుగుణంగా నాడు ఏర్పడిన ఈ వ్యవస్థ ఇప్పటికీ కొనసాగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గవర్నర్ వ్యవస్థ వారధిలా ఉండాలనే ఉద్దేశంతో దీనిని కొనసాగిస్తున్నారు. కానీ ఇదే గవర్నర్ వ్యవస్థను ఆసరా చేసుకుని కేంద్ర ప్రభుత్వాలు, రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించిన సందర్భాలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఓ బిల్లును ఆమోదించినప్పుడు స్పష్టత కోరే అధికారం గవర్నర్‌కు ఉంది. అయినా ఆ బిల్లును అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే. దేశంలో గవర్నర్లకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య వివాదాలు కొత్తేమీ కాదు. చాలా రాష్ట్రాల్లో గతంలో ఇలాంటి వివాదాలు తారాస్థాయికి వెళ్లాయి. మొన్నటిదాకా ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ వర్సెస్ అక్కడి గవర్నర్ మధ్య వివాదం గతంలో నిత్యకత్యంలా మారింది. అసలు గవర్నర్ పదవి అనేది ఫెడరల్ వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించాల్సిన బాధ్యతాయుతమైన స్థానం. అయితే ఇక్కడ బాధాకరమైన విషయమేమంటే రాష్ట్రాల్లో ప్రత్యర్థి పార్టీ ప్రభుత్వం ఉన్నపుడు, కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న గవర్నర్లు ప్రభుత్వ విధానాలను అడ్డుకోవడం వంటి ఆరోపణలు ఎదురవుతున్నాయి.

ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయంగా మిగిలింది. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి వ్యవహారంపై ఇచ్చిన తీర్పులో, రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్ తిరస్కరించినా, మళ్లీ అవే బిల్లులు తిరిగి రెండోసారి ఆమోదించి పంపినప్పుడు వాటిని రాష్ట్రపతికి పంపకుండా తన వద్దే ఉంచుకోవడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభావం చూపే అంశంగా ఉందని, గవర్నర్ తన పదవి ద్వారా స్వాతంత్ర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించొద్దని హెచ్చరించింది. అలాగే బిల్లులను ఆమోదించడంలో ఆలస్యం చేయకూడదని, మూడు నెలల వ్యవధిలోనే నిర్ణయం తీసుకోవాలని కోర్టు సూచించింది. అలాగే వైస్ ఛాన్సలర్లు, ఇతర విద్యా వ్యవస్థ సంబంధిత నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై జాప్యం చేయకూడదన్న సూచన కూడా ఈ తీర్పులో ఉంది. అయితే ఇది కేవలం తమిళనాడు గవర్నర్ విషయంలోనే కాకుండా, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఈ తీర్పు మార్గదర్శకంగా నిలుస్తుందనేది న్యాయనిపుణుల అభిప్రాయం. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో కేంద్ర, రాష్ట్ర సంబంధాల్లో స్పష్టత తీసుకురావడంతో పాటు, ఫెడరల్ వ్యవస్థను మరింత బలపరిచే దిశగా ఉన్నది. కాబట్టి ఇప్పటికైనా గవర్నర్ వ్యవహారశైలి మారకపోతే, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దిగజారే ప్రమాదం ఉంది. గవర్నర్ ఒక స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా, రాజ్యాంగ ప్రమాణాలను గౌరవించే వ్యక్తిగా ఉండాలన్నది ఈ తీర్పు ద్వారా వెల్లడైన సందేశం.

ఈ గవర్నర్ల వివాదమనేది మన తెలుగు నేలను కూడా గతంలో ఆవహించిన సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి ఎపి, రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఇప్పటి వరకు పనిచేసిన గవర్నర్లలో అత్యంత వివాదాస్పదుడు రామ్‌లాల్. 1984లో ఎన్‌టి రామారావు ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా రద్దు చేసి నాదెండ్ల భాస్కరరావును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అనుమతించిన గవర్నర్‌గా ఆయన చరిత్రలో నిలిచారు. ఆనాటి కాంగ్రెస్ సారథ్యంలో ఇందిరా గాంధీ అయినా, నేడు బిజెపి సారథ్యంలో నరేంద్ర మోడీ అయినా కేంద్రంలో ప్రభుత్వం మారిన ప్రతీసారి రాష్ట్రాల్లో తమ ఇష్టానుసారంగా గవర్నర్లను మార్చే చర్యల వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్ వ్యవస్థే ఇబ్బందికరంగా మారింది. దాని పర్యవసానంగానే నేడు గవర్నర్లు కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్లుగా వ్యవహరిస్తూ బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆయా ప్రభుత్వాల నేతత్వంలో అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను క్లియర్ చేయటం లేదు. దీనివల్ల గవర్నర్ వ్యవస్థ రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి భంగం కలిగిస్తుంది. ఇది రాష్ట్రాల మధ్య విభేదాలకు దారితీస్తుంది. మోడీ ప్రభుత్వం గవర్నర్లను అడ్డుపెట్టుకుని రాష్ట్రాల హక్కుల మీద, రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాల మీద తీవ్రమైన దాడి చేయడం 2014 నుండి జరుగుతూనే ఉంది. మహరాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, కర్నాటక, కేరళలో ఈ దాడులను చూశాం. గవర్నర్లకు రాజ్యాంగం ఇచ్చిన కొన్ని విచక్షణాధికారాలను ఉపయోగించుకుని వారు సమాంతర అధికార కేంద్రాలుగా మారడానికి ప్రయత్నిస్తున్నారు. మన రాజ్యాంగంలోని అన్ని మౌలిక అంశాల మీద అంటే లౌకికత్వం, ప్రజాసామ్యం ముఖ్యంగా పార్లమెంటరీ ప్రజాసామ్యం, ఫెడరలిజం మొదలైన రాజ్యాంగ మౌలిక అంశాలన్నింటి మీద జరుగుతున్న దాడిలో ఇదో భాగం. అందుకే ప్రజాస్వామ్యంలో ఏమాత్రం ప్రాధాన్యత లేకుండా ఆరో వేలుగా ఉండి, అసలు ప్రజాస్వామ్యాన్నే పెను ప్రమాదంలోకి నెడుతున్న ఈ గవర్నర్ వ్యవస్థ అవసరం ఇంకా ఉన్నదా? అని ఆలోచించాల్సిన సమయం వచ్చింది.




# నీతికథలతో పిల్లల్లో మనోవికాసం !



కథలు చెప్పడం అనాదిగా వస్తున్న సదాచారం. చిన్నతనంలో పిల్లలు అన్నం తినడానికి మారాం చేస్తే “అనగనగా ఒక రాజు” అంటూ నీతి కథలు చెప్పేవాళ్లు. అమ్మ, నాన్న, తాత, నాన్నమ్మ లేదా అమ్మమ్మలు కథలు చెబితే జోలపాట వలె వింటూ నిద్రలోకి జారుకునే వారు చంటి పిల్లలు. అమ్మమ్మ కథలు పిల్లల జీవితాలను మార్చుతాయని సామెత కూడా ఉన్నది. నేటి డిజిటల్ యుగంలో కథలు చెప్పే ఓపిక పెద్దలకు, కథలు వినే శ్రద్ధ పిల్లల్లో క్రమంగా తగ్గుతోంది. అన్ని వయస్సుల వారికి కథలు వినడం చాలా ఇష్టంగా ఉండేది. ముఖ్యంగా పిల్లలు నీతి కథలు, నాటి చందమామ కథలు, అలనాటి బాలమిత్ర కథలు వినడానికి ఆసక్తి చూపే వారు. నాటి ఉమ్మడి కుటుంబాల్లో తాతలు, అమ్మమ్మలు, నాన్నమ్మలు ఆయా కుటుంబాల్లోని పిల్లలు, యువతకు రామాయణ మహాభారత కథలను ఆసక్తికరంగా వివరించే వారు. ఆ కథలను జీర్ణించుకున్న పిల్లలు తమ మనో విస్తృతిని పెంచుకుంటూ సన్మార్గంలో నీతి నియమాల చట్రంలో గౌరవంగా జీవించే ప్రయత్నాలు చేసేవారని మనకు తెలుసు. తరతరాలుగా కథలు ఒకరి నుంచి మరొకరికి చెప్పబడుతూనే ఉన్నాయి, విలువల బోధనలు జరుగుతూనే ఉన్నాయి. ఇలా రాబోయే తరానికి జీవన విలువలను పరిచయం చేయడానికి కథలు చెప్పడం ఎంత ముఖ్యమో తెలపడానికి ప్రతి ఏట ఏప్రిల్ 27న “జాతీయ కథలు చెప్పే దినోత్సవం” లేదా “నేషనల్ టెల్ ఏ స్టోరీ”ని పాటించడం ఆనవాయితీగా మారింది. కథలు అనేక రకాలుగా ఉంటాయి. మనం ఒక పుస్తకం చదివి లేదా మన అనుభవం నుంచి తెలుసుకొని మరో తరానికి చెప్పడం పెద్దల బాధ్యత అని మరువరాదు. చిన్నతనంలో విన్న పిల్లలు కథలు చెరగని ముద్రలు వేస్తూ జీవితాంతం వారికి మార్గనిర్దేశనం చేస్తాయి. మన బంధువుల్లో లేదా మిత్రుల కుటుంబాలకు చెందిన పిల్లలు, యువతతో నీతి కథలు పంచుకోవడం ఒక సదాచారమే కాదు అది వారి జీవితంలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. కథలు చెప్పడం వల్ల చెప్పిన వారికి, విన్న వారికి మధ్య సత్సంబంధాలు నెలకొంటాయి. అమెరికాలో ప్రారంభమైన “జాతీయ కథలు చెప్పే దినం” సందర్భంగా ప్రజలు కథలు ఇతరులకు పంచుకోవడం వల్ల భావోద్వేగాల నియంత్రణ కమ్యూనికేషన్, క్రియేటివిటీ, అవగాహన, ఆత్మవిశ్వాసం, మనో విస్తృతి, ఒకరినొకరు కనెక్ట్ కావడం, సామాజిక వాతావరణం సృష్టించడం, ఆలోచనాశక్తి పెరగడం, విమర్శనాత్మక ఆలోచనలు ప్రోత్సహించబడడం, భాషపై పట్టు, ప్రేరణ, కొత్త పరిచయాలు, సృజనాత్మక, వినడమనే సుగుణం, సంస్కృతీ వారసత్వాల వితరణ, వాక్కు, కొత్త ఆలోచనలు పురుడు పోసుకోవడం, దయ/సహానుభూతి, ఆశావహ దృక్పథం, ప్రపంచాన్ని చూసే దృక్కోణం, ఇతర నైపుణ్యాలు లాంటివి పెరుగుతాయి. కథలు చెప్పడంలో మౌఖిక, డిజిటల్, దృశ్య, వ్రాతపూర్వక రూపాలు ఉన్నాయి. సినిమాలు, పుస్తకాలు, కవితలు, పాటలు, పెయింటింగ్‌లు కూడా కథలు చెప్పే రూపాల్లోకి వస్తాయి. మౌఖిక కథలు చెప్పడం అంటే పురాణ పద్యాలు, శ్లోకాలు, ప్రాసలు, పాటలు లాంటి రూపాలు ఉండవచ్చు. కథలు చెప్పడం పట్ల మక్కువ ఉంటే అనేక కెరీర్ అవకాశాలు (స్క్రీన్ రైటర్, సృజనాత్మక రచయిత, సినీ దర్శకులు, వీడియో గేమ్ రచయితలు, కంటెంట్ స్ట్రాటజిస్టులు, పాడ్‌కాస్ట్ నిర్మాతలు, స్టోరీబోర్డ్ కళాకారులు, యానిమేటర్స్ లాంటి) కూడా ఉంటాయి. ఒకప్పుడు మనుషులు మాత్రమే చెప్పే కథలను నేడు ఏఐ విప్లవంతో ఆసక్తికరంగా, ఆకర్షణీయంగా చెప్పడం చూస్తున్నాం. సాంకేతికత, సృజనాత్మకత కలయికతో ఏఐ తన పరిధిని విస్తరిస్తోంది. ఇది మరింత గొప్ప, వైవిధ్యమైన కథనాలకు దారి తీస్తున్నది. తల్లితండ్రులు, పెద్దలు తమ డిజిటల్ ప్రపంచపు నీలి తెరల్లోంచి కొంత సమయం తీసుకొని తమ పిల్లలకు కథలు చెప్పడానికి వెచ్చించాలి. పిల్లల్లో వినే కళను కూడా పెంచండి. నేటి పెద్దలు కొంత వరకు తమ పిల్లలకు కథలు చెప్పడం నేర్చుకోవాలి. కథలను వింటూ ఎదిగిన పిల్లల వ్యక్తిత్వం ఇతర పిల్లల కన్న విలక్షణంగా ఉంటుందని గమనించాలి.

# ప్రసూతి చికిత్స పితామహుడు



డా॥ వి.ఎన్.శిరోద్కర్ ప్రపంచవ్యాప్తంగా ‘శిరోద్కర్ కుట్టు’ కనుగొన్న వ్యక్తిగా ఖ్యాతిగాంచారు. ఆయన మహిళల వ్యాధుల చికిత్సకు ఎంతో దోహదం చేశారు. విఠల్ నగేశ్ శిరోద్కర్ 1899లో గోవాలోని శిరోదా గ్రామంలో జన్మించారు. గ్రామం పేరు మీదనే వారికి ఆ ఇంటి పేరు సంక్రమించింది. హుబ్లీలో విద్యను అభ్యసించి ముంబయిలోని గ్రాంట్ వైద్య కళాశాలలో చేరారు. 1923లో ఎం.బి.బి.ఎస్. పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. గర్భధారణ, ప్రసూతి శాస్త్రంలో స్పెషలైజేషన్‌తో ముంబయి విశ్వవిద్యాలయం నుంచి 1927లో యం.డి. పట్టా పొందారు. ఉన్నత విద్య కోసం ఇంగ్లాండు వెళ్ళారు. అక్కడ పని చెయ్యటం ఆయనకు ఎంతగానో తోడ్పడింది. ఆధునిక శస్త్ర చికిత్స విధానాలను అక్కడ నేర్చుకున్నారు. ఎందరో ప్రముఖ వైద్యులను, శాస్త్రజ్ఞులను కలుసుకున్నారు. 1931లో ఎఫ్.ఆర్.సి.ఎస్ (ఇంగ్లాండు) పొందారు. ముంబయిలో జె.జె.ఆసుపత్రులకు గర్భధారణ, స్త్రీల వ్యాధులలో గౌరవ ఆచార్యులుగా నియుక్తులయ్యారు. జె.జె.ఆసుపత్రి చాలా విశిష్టమైనది. 4,000 పడకలతో ప్రపంచంలోని పెద్ద ఆసుపత్రులలో అది ఒకటి. 1,500 పట్టా స్థాయి, 650 పిజి స్థాయి విద్యార్థులు ఉంటారు. అది ఆసియాలో ఆధునిక విద్యకు 175 సంవత్సరాల చరిత్ర కలిగిన ఒక ప్రాచీన విద్యా సంస్థ. ఇదే సంస్థలో చారిత్రక ఖ్యాతి గాంచిన రాబర్ట్ కాచ్ పనిచేశారు. క్షయ వ్యాధి మీద చేసిన పరిశోధనలకు అతనికి నోబెల్ పురస్కారం లభించింది. మామూలు గర్భసంచిలో గర్భాశయ ముఖ కండరం మూసుకుని ఉంటుంది. బలహీన గర్భాశయంలో గర్భాశయ ముఖద్వారం తెరుచుకుని ఉంటుంది. 1955లో డా॥ శిరోద్కర్ గర్భాశయ ముఖానికి శస్త్ర చికిత్స గురించి వివరించారు. కాల పరీక్షకు నిలబడి ఈనాటికీ దీనిని పాటిస్తున్నారు. గర్భాశయ లోపాలను సరిచేయడానికి ప్రత్యేకమైన పరికరాలను రూపొందించారు. దీనికి చాలా మార్పులు చేశారు కానీ అసలు శస్త్ర చికిత్స ఇప్పటికీ అద్వితీయంగా నిలిచి ఉంది. 1951లో పారిస్ లోనూ, 1956లో నేపుల్స్ లోనూ జరిగిన అంతర్జాతీయ సమావేశాలలో తన శస్త్ర చికిత్స గురించి వివరించారు. ఒక హాలీవుడ్ తారకి ఈ పద్ధతితో శస్త్ర చికిత్స సఫలం కావడంతో అతడి ఇటాలియన్ బంధం మరింత బలపడింది. అన్ని రకాల గర్భస్రావాలకు తన శస్త్ర చికిత్స పని చేయదని తెలుసుకోగల సునిశిత బుద్ధి ఆయనది. ఎటువంటి పరిస్థితుల్లో తన శస్త్ర చికిత్స ఉపయోగపడే అవకాశముందో, ఎటువంటి వాటిలో ఉపయోగపడదో స్పష్టంగా విశదీకరించారు. సామాన్యంగా అనిపించే ప్రతిదానిని ప్రశ్నించే తత్వం కలిగిన డా॥ శిరోద్కర్‌కు శస్త్ర చికిత్స, దాని వెనక ఉన్న ఆలోచన తట్టి ఉండొచ్చు. ఈ శస్త్ర చికిత్సపై రాసిన పత్రానికి పీఠికలో ఇలా పేర్కొన్నారు ”పరిపూర్ణం కాని శస్త్ర చికిత్స పద్ధతుల పట్ల నేను సంతృప్తి చెందేవాడిని కాదు. ఎప్పటి నుంచో వాడుకలో ఉన్న పద్ధతులను మెరుగు పరచడానికి నాకు ఉపాయాలు తడుతూ ఉండేవి.”1951 జూన్‌లో ఫ్రెంచి గైనకాలజీ సంఘ రజతోత్సవ ఉత్సవాల్లో, గర్భాశయ ముఖం చుట్టూ మూడు వరుసల కాటన్ పెట్టడానికి శస్త్ర చికిత్స చేసే విధానాన్ని చిత్రాల ద్వారా చూపించారు. ఆ తరువాత కరిగే గుణం ఉన్న కాటన్ ఇందుకు సరైనది కాదని గమనించారు. ఈ పద్ధతిని మార్చి 4–6 నెలల్లో అకారణంగా జరిగే గర్భస్రావాలకు తొడ నుంచి తీసిన నారపట్టి (ఫాసియా లాటా) లినెన్లు ఉపయోగించే శస్త్ర చికిత్సను రూపొందించారు. దీనినే ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ”శిరోద్కర్ శస్త్ర చికిత్స”గా పిలుస్తున్నారు. ఇందుకు రాబోయే తరాలు ఎప్పటికీ ఆయనను గుర్తుంచుకుంటాయి. 1971 మార్చి 7న ప్రొఫెసర్ శిరోద్కర్ ముంబయిలో మరణించారు. ఆయన తల్లి గర్భాశయ ముఖ క్యాన్సర్‌తో మరణించారు. డా॥ శిరోద్కర్ కుమారుడు మనోహర్ శిరోద్కర్ ఈ వ్యాధికి ఉన్న వైరల్ కారణాలపై పరిశోధనలు జరిపారు. మొదట్లో ఆయన జాన్ హాప్కిన్స్ ప్రజారోగ్య కళాశాలలో పని చేశారు. క్యాన్సర్ కారకమైన ‘రౌస్ సర్కోమా’ వైరస్ (మొట్టమొదటగా కనుగొన్న క్యాన్సర్ వైరస్) గురించి పరీక్షలు జరిపారు. తరవాత ఆయన పూనాలోని రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ వైరస్ పరిశోధనా కేంద్రంలో పని చేశారు. యువకునిగా ఉన్నప్పుడు మనోహర్ శిరోద్కర్, ప్రఖ్యాతిగాంచిన తన తండ్రి పట్ల ఆరాధన ఉన్నప్పటికీ, వైద్య విద్య పట్ల ఆసక్తి చూపలేదు. 1976లో, మనోహర్, ఆయన భార్య సుధ డా॥వి.ఎన్.శిరోద్కర్ జ్ఞాపక పరిశోధన ఫౌండేషన్ ని స్థాపించారు. ఈ సంస్థ మనోహర్ శిరోద్కర్, ఆయన తండ్రి కన్న కలలకు రూపాన్ని ఇచ్చింది. ఈ సంస్థ అట్టడుగు వర్గాలకు చెందిన యువతుల్లో గర్భాశయ ముఖ క్యాన్సర్ పరీక్షలు జరుపుతుంది. వైరల్ వ్యాధులను నయం చేయడానికి కొత్త జైవిక ఏజెంట్లపై పరిశోధనలు చేస్తుంది. విధి నిర్వహణలో తీరిక లేకుండా ఉండటమే కాకుండా, ప్రొ. వి.ఎన్. శిరోద్కర్ విస్తృతంగా రాసేవారు. సాంఘిక వైద్యంలో ఆసక్తి కనపరిచేవారు. గర్భస్రావాలకు సంబంధించిన శాంతీలాల్ షా కమిటీలో ఆయన సభ్యులు. భారత దేశంలో కుటుంబ నియంత్రణ సంస్థను స్థాపించారు. 1971లో భారత ప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్ బిరుదుతో సత్కరించింది.

# అమెరికా కోసమే దశాబ్దాలుగా ఈ దరిద్రపు పని

లండన్ : పాశ్చాత్య దేశాల కోసం తమ దేశం ఉగ్రవాదుల సంస్థలకు దన్నుగా నిలుస్తున్నదని. శిక్షణ ఇస్తున్నదని, నిధులు సమకూరుస్తున్నదని పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ అంగీకరించారు. ఈ తప్పిదం పాకిస్తాన్‌కు చేటు తెచ్చిందని ఆయన చెప్పారు. పహల్‌గామ్‌ల ఉగ్ర దాడి నేపథ్యంలో పాకిస్తాన్ స్పందన, ఉగ్రవాదంపై వైఖరి గురించి స్కై న్యూస్‌కు ఇంటర్వ్యూలో పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ఆసిఫ్‌ను న్యూస్ ప్రెజెంటర్ యాల్దా హకీమ్ ప్రశ్నించారు. ఇటీవల పహల్‌గామ్‌లో ఉగ్ర దాడిలో 26 మంది వ్యక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ‘సార్, ఈ ఉగ్ర సంస్థలను సమర్థిస్తున్న, శిక్షణ, నిధులు ఇస్తున్న సుదీర్ఘ చరిత్ర పాకిస్తాన్‌కు ఉందని అంగీకరిస్తారా’ అని హకీమ్ అడిగారు. ‘నిజమే. మూడు దశాబ్దాలుగా యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్‌తో సహా పాశ్చాత్య దేశాల కోసం మేము ఈ దరిద్రపు పని సాగిస్తున్నాం’ అని ఆసిఫ్ సమాధానం ఇచ్చారు. ‘అది పొరపాటే. దాని వల్ల మేము నష్టపోయాం. అందుకు మీరు నాతో ఇలా అంటున్నారు. మేము సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా, ఇంకా 9/11 తరువాత యుద్ధంలో మేము చేరి ఉండకపోతే, పాకిస్తాన్‌దీ తిరుగులేని ట్రాక్ రికార్డు’ అని ఆయన అన్నారు. ‘ఈ ప్రాంతంలో ఏమి సంభవించినా పాకిస్తాన్‌ను నిందించడం అగ్ర రాజ్యాలకు ఎంతో సౌకర్యంగా ఉంటున్నది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా 19810 దశకంలో వారి పక్షాల పోరాడినప్పుడు, ఈనాటి ఈ ఉగ్రవాదులు వాషింగ్టన్‌లో విందు చేశారు. ఆతరువాత 9/11 దాడులు జరిగాయి. మళ్లీ అదే పరిస్థితి వచ్చింది. అప్పట్లో మా ప్రభుత్వం పొరపాటు చేసిందని నా భావన’ అని ఆయన తెలిపారు. ఆ సమయంలో పాకిస్తాన్‌ను ‘పావుగా ఉపయోగించుకున్నారు’ అని ఆసిఫ్ అన్నారు. పహల్‌గామ్‌లో మంగళవారం నాటి ఉగ్ర వాడికి, దాడికి తన బాధ్యత ఒప్పుకున్న నిషిద్ధ లష్కరె తయ్యిబా (ఎల్‌ఇటి) అనుబంధ సంస్థ ‘ది రెసిస్టెన్స్ ఫ్రంట్’ (టిఆర్‌ఎఫ్)కు పాకిస్తాన్‌ను నిందిస్తుండడం గురించి మంత్రిని ప్రశ్నించారు. ‘పాకిస్తాన్‌లో లష్కరె తయ్యిబా ఇక ఎంత మాత్రం ఉనికిలో లేదు. అది అంతరించింది. మాతృ సంస్థ ఉనికిలో లేనప్పుడు అనుబంధ సంస్థ ఇక్కడ ఎలా ఊపిరి పోసుకుంటుంది’ అని ఆసిఫ్ అన్నారు. పహల్‌గామ్ ఉగ్ర దాడి ఫలితంగా పరిస్థితులు విషమిస్తాయని పాకిస్తాన్ భయపడుతోందా అని ప్రశ్నించినప్పుడు సముచిత రీతిలో స్పందించేందుకు తమ దేశం సిద్ధంగా ఉందని మంత్రి ఆసిఫ్ సమాధానం ఇచ్చారు.



# తెలంగాణలో కొనసాగుతున్న ఏసీబీ సోదాలు

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

తెలంగాణలో ఏసీబీ అధికారులు శనివారం ఏకకాలంలో రైడ్స్ చేయడం సంచలనంగా మారింది. కాళేశ్వరం మాజీ ఈఎన్సీ హరీరామ్‌కు చెందిన హైదరాబాద్‌లోని నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఎన్డీఎస్ఏ రిపోర్ట్ ఆధారంగా ఏసీబీ అధికారులు తనిఖీలు జరుపుతున్నారు. ఏక కాలంలో 14 చోట్ల ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. కాళేశ్వరం డిజైన్‌లో హరీరామ్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట హరీరామ్ విచారణకు హాజరయ్యారు. కాగా.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ రిపోర్టులో వెల్లడించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్‌లో అనేక లోటుపాట్లు ఉన్నాయని రిపోర్టులో పేర్కొంది. ఈ రిపోర్టు ఆధారంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కీలకంగా వ్యవహరించిన అధికారుల పాత్రపై ఏసీబీ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్‌గా విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ వల్ల ఎలాంటి ఉపయోగం లేదని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని కాంగ్రెస్ నేతలు మొదటి నుంచి ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణలపై బీఆర్ఎస్ నేతలు ఖండిస్తునే ఉన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిన్న(శుక్రవారం) మీడియాలో ఈ ప్రాజెక్ట్ గురించి షాకింగ్ కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కేసీఆర్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. ఈ ప్రాజెక్ట్‌లో అవినీతి చేసిన వారిని వదలబోమని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈక్రమంలో ఏసీబీ అధికారుల సోదాలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## పరిశోధక విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఆచార్య సి హెచ్ బలరాములు





హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సామాజిక శాస్త్ర పరిశోధనలు కొనసాగాలి అని కాకతీయ విశ్వవిద్యాలయ, ప్రభుత్వ పాలన విశ్రాంత విశ్రాంత ఆచార్యులు ఆచార్య చిన్నాల బలరాములు అన్నారు. శుక్రవారం ఉదయం కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన, మానవ వనరుల విభాగం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం చివరి రోజు కార్యక్రమం లో పాల్గొని ఆచార్య చిన్నాల బలరాములు 'రిపోర్ట్ రైటింగ్%-% అనే అంశంపై మాట్లాడుతూ అన్ని సమస్యలకు మూల కారణం పేదరికమే అని, ఈ పేదరికమే చుట్టే అన్నిరకాల సామాజిక సమస్యలు ముడిపడివున్నాయని, సామజిక శాస్త్ర పరిశోధకులు క్షేత్రస్థాయిలో పరిశోధన చేసి, పేదరిక మూలకారణాలను వెలికి తీసి, వాటి సమస్యకు సానుకూల పరిష్కార మార్గాలను అన్వేషించాలని. అందుకుగాను పరిశోధకుడు తమ పరిశోధన ఫలితాలను ఒక క్రమ పద్ధతిలో క్రోడీకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా. ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా. ఒడ్డేపల్లి మోహన్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అనుమతులు లేని అవని జూనియర్ కళాశాలలను సీజ్ చేయాలి

ఏఐఎఫ్.డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున




హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

రాష్ట్ర విద్యా శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా హన్మకొండ పట్టణం భీమారం, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాలలో నిర్వహిస్తున్న అవని జూనియర్ కళాశాలలను సీజ్ చేసి ఆ యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎఫ్ డి ఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. హనుమకొండ పట్టణ%శీ% నుండి అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఎఫ్ డి ఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ.. భీమార%శీ%, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతంలోని అవని జూనియర్ కళాశాల ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ఎలాంటి పర్మిషన్ లేకుండా, పెద్ద పెద్ద హోర్డింగులు ప్లెక్సీలు బ్రోచర్లు వేస్తూ విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్ తీసుకోవడం జరుగుతుంది, పేరుకు అకాడమీలని చెప్పుకుంటూ విద్యాశాఖ కండ్లు గప్పి జూనియర్ కళాశాలలు నిర్వహించడం సిగ్గుచేటు, కళాశాల పర్మిషన్ లేకుండా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ కళాశాలలు నిర్వహిస్తూ, అడ్మిషన్ల పేరుతో అధిక ఫీజులు లక్షలలో వసూలు చేస్తున్న అవని యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆ కళాశాలలను సీజ్ చేయాలని గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# ఇందిరమ్మ ఇండ్ల పథకంలో రెండో దఫా గృహాల నిర్మాణాల లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ డా సత్య శారదా

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రెండో దఫా గృహాల నిర్మాణాల కోసం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం వరంగల్ నగరం, బల్దియా పరిధి 18 డివిజన్ క్రిస్టియన్ కాలనీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు సర్వే తీరును క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. రెండో దఫా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపునకు సంబంధించి అర్హులేనా కదా అన్న విషయాన్ని భౌతికంగా పరిశీలించి, డేటా ఆధారం గా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిర్వహిస్తున్న సర్వే విధానాన్ని కలెక్టర్ పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు సమర్థంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధల మేరకు అర్హుల గుర్తింపు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతో జరగాలన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు నియమించిన ప్రత్యేక అధికారి అత్యంత జాగ్రతతో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. ఈనెల 30 వరకు అర్హతల పరిశీలన ప్రక్రియ పూర్తికావాలన్నారు. భూమి విస్తీర్ణం 60 గజాలకు మించకూడదని, గతంలో బేస్మెంట్, పిల్లర్స్ కట్టిన వారు ఇందిరమ్మ పథకానికి అర్హులుకారనే విషయాన్ని గుర్తించాలనీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం నకు ఎంపికైనవారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ప్రొసీడింగ్స్ అందిన తర్వాతే నూతన ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసుకుని ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ అధికారి గణపతి, కార్పొరేటర్ వస్కుల బాబు, ప్రత్యేక అధికారి రమేష్, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# కేయు రిజిస్ట్రార్ ఛాంబర్ లో కాంట్రాక్టు అధ్యాపకుల బైటయింపు





8వ రోజు కేయు సమ్మెకు సంఘీభావం ప్రకటించిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి హరవర్ధన్ రెడ్డి

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని గత ఎనిమిది రోజులుగా నిరసనలు చేపట్టిన ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడంలో యూనివర్సిటీ అధికారులు మేనేమేశాలు వేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర కో ఆర్డినేషన్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేయూ రిజిస్టర్ ఛాంబర్ లో కాంట్రాక్ట్ అధ్యాపకులు బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేయూ రిజిస్టర్ ప్రతిస్పందిస్తూ మీకు సంబంధించిన సమాచారం అంతా ప్రభుత్వానికి చేరవేస్తున్నామని, త్వరలో మీ సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభవాన్ని వ్యక్తం చేయటం జరిగింది. అంతేకాకుండా ఎనిమిదో రోజు సమ్మెకు కాంగ్రెస్ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి విచ్చేసి తన మద్దతును తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించడం న్యాయమైనదేనని, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ లను రెగ్యులరైజ్ చేసిన మాదిరిగానే మీకు తగిన న్యాయం చేయాల్సిందేనని, రెండు మూడు రోజులలో ప్రభుత్వం దగ్గరికి మీ ప్రతినిధి బృందంను తీసుకుపోయే ప్రయత్నం చేస్తానని హామీని ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కాంట్రాక్ట్ అధ్యాపకులు శనివారం ఉదయం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని కలిసి తమ సమస్యను వెల్లడి చేసుకోవడం జరిగింది. సీఎం దృష్టికి తీసుకుపోయి మాట్లాడుతామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. పీ కరుణాకర్ రావు, డా. రంగారెడ్డి, డా. అంజనరావు, డా. శ్రీధర్ కుమార్ లౌద్,డా. సాదు రాజేష్, డా. సతీష్, డా. బిక్షపతి, డా. ఒ. రవీందర్, డా. జితేందర్ డా. జూల సత్య, డా. ఆరూరి సూర్యం, డా. సూర్యనారాయణ,డా. స్వామి, డా. చంద్రశేఖర్, డా. నాగయ్య, డా. రఘు వర్ధన్ రెడ్డి, డా. ఫిరోజ్ , డా. మల్లేష్,డా. శ్రీదేవి, డా. కవిత, డా. సరిత, డా సుజాత,రాజేశ్వరి,డా. కల్పన,డా. వాణిశ్రీ, శ్రీజ, దీప్తి,రూమనా అబిద్దీన్, డా. పరినఫాతిమా,సలోని, డా. రేఖ, డా. రమాదేవి, డా. బ్లేస్సి ప్రియాంక, డా. ప్రసాద్, డా. సంగీత్, దయాకర్, డా. గడ్డం కృష్ణ, డా. సుచరిత పాల్, తూర్పటి వెంకటేష్, కిషన్, డా. సతీష్ కుమార్,డా. రమేష్, డా. రాజు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడొద్దు..





తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం
సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ
లారీల కొరత లేకుండా చూస్తాం..
కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షమే
కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ
సిద్దిపేట రూరల్ మండలం తొర్నాల గ్రామం

సిద్దిపేట జిల్లా జై భీమ్ న్యూస్

రైతులు అధైర్య పడవద్దు అని, అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని చివరి గింజల వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామంలో ఐకెపి సెంటర్ తో పాటు, రోడ్లపై ఆరబోసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆయన ఆయా శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, అకాల వర్షాల వల్ల దాన్యం తడిసిపోయిందని రైతులు బాధ పడవద్దని, తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు లారీల కొరత ఉందని తెలపడంతో ఆయన సివిల్ సప్లై శాఖ అధికారి తనుజ తో ఫోన్లో మాట్లాడి లారీల కొరత లేకుండా చూడాలని, రోజుకు మూడు లారీల చొప్పున పంపి ధాన్యాన్ని త్వరితగతిన కొనేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మంద పాండు, నాయకులు పూజల గోపికృష్ణ, కలియుముద్దీన్, అంజిరెడ్డి, మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ లు సదాశివరెడ్డి దేవయ్య, ఏఓ నరేష్, డిప్యూటీ ఎమ్మార్వో రాజేశం, ఏఈఓ గీత తదితరులు పాల్గొన్నారు.

# కారుబాంబు పేలుడుకు బలైన రష్యా జనరల్

మాస్కో సమీపాన శుక్రవారం కారు బాంబు పేలుడులో అగ్రస్థాయి రష్యా జనరల్ ప్రాణాలు కోల్పోయారు. ఇది ఉగ్రవాద దాడిగా రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ వెల్లడించింది. రష్యా రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన మెయిన్ ఆపరేషన్స్ డైరెక్టరేట్ ఆఫ్ జనరల్ స్టాఫ్ డిప్యూటీ డెరెక్టర్ లెఫ్టినెంట్ జనరల్ 59 ఏళ్ల యారోస్లోవ్ మొస్కాలిక్ హతులయ్యారని దర్యాప్తు కమిటీ వెల్లడించిందని వెస్టీ ఎఫ్ఎం రేడియో వివరించింది. కారు పక్కనే ఉంచిన ఓ గ్యాస్ సిలిండర్‌లో బాంబును పెట్టి దానిని రిమోట్ సాయంతో పేల్చివేసినట్టు గుర్తించారు. ఈ దాడికి కారకులెవరో ఇంకా తెలియరాలేదు. సంఘటన స్థలంలో పడి ఉన్న పేలుడు పరికరం తునకలను పరీక్షకు పంపినట్టు దర్యాప్తు కమిటీ అధికార ప్రతినిధి స్వెత్లానా పెటెర్న్‌కో చెప్పారు. మొస్కాలిక్ రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధిగా అనేక చర్చల్లో పాల్గొనేవారు. రష్యా సైన్యం నిర్వహించే ప్రధాన ఆపరేషన్ల విషయంలో డైరెక్టరేట్ చీఫ్‌కు యారొస్లోవ్ సహాయ కారిగా ఉంటారు. ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధలోకూడా ఆయనది చాలా కీలక పాత్ర. శుక్రవారం నాడు క్రెమ్లిన్‌తో అమెరికా రాయబారి స్టీవ్ విట్‌కోఫ్ చర్చలు జరగనున్న సమయంలో ఈ సంఘటన జరగడం చర్చనీయాంశం అయింది. ఉక్రెయిన్ క్యాంపైన్‌తో సంబంధం ఉన్న అనేక రష్యా మిలిటరీ అధికారులు తమ ఇళ్ల వద్దే హత్యకు గురవుతున్నారని ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ ఎస్‌బియు ఏజెంట్లు ఆరోపించారు. ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే అంశంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ మాస్కోకు వెళ్లారు. ఈ విషయాన్ని ఇంటర్ ఫాక్స్ న్యూస్ ఏజెన్సీ ధ్రువీకరించింది. ఈ పర్యటనలో భాగంగా ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే దీనిని ఇప్పటివరకు క్రెమ్లిన్ వర్గాలు ధ్రువీకరించలేదు. యుద్ధానికి పరిష్కారం కోసం ఇప్పటికే విట్కాఫ్ మూడుసార్లు మాస్కోను సందర్శించారు. ఫిబ్రవరి 11, మార్చి 13, ఏప్రిల్ 11న ఆయన పుతిన్‌తో మాట్లాడారు. ఈ చర్చల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో పురోగతి కనిపిస్తోందని ట్రంప్ పేర్కొనడం గమనార్హం.

# ఎయిర్ పోర్టు తేనందుకా.. వరంగల్‌ను అభివృద్ధి చేయనందుకా

**ఎందుకు టిఆర్ఎస్ రజితోత్సవ సభ**
**దళితులను..బీసీలను మోసం చేసినందుకా**
**ఉమ్మడి వరంగల్ జిల్లాను మోసం చేసిన మోసగాళ్లు టిఆర్ఎస్ నేతలు**
**ఏం ముఖం పెట్టుకొని సభకు వస్తారు**
**10 సంవత్సరాలు పందికొక్కుల దోసుకుతిన్నారు**
**పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆత్మకూర్**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రత్యేక తెలంగాణ కోసం ప్రాణాలను సైతం త్యాగాలు చేసిన తెలంగాణ ప్రజలను విస్మరించి 10 సంవత్సరాలు పందికొక్కుల దోచుకతిన్న దొంగలు టిఆర్ఎస్ నేతలు అని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ మండిపడ్డారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ కు ఎయిర్ పోర్ట్ తేనందుక లేక వరంగల్ ను అభివృద్ధి చేయనందుక రజితోత్సవ అని మండిపడ్డారు. తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని దోచుకుని, ప్రభుత్వ భూములను సైతం బినామీ పేర్లతో సహా చేసి అప్పుల రాష్ట్రంగా మార్చిన టిఆర్ఎస్ నేతలు ఏ ముఖం పెట్టుకొని రజితోత్సవ సభకు అని వస్తున్నారని మాదాసి శ్రీధర్ ప్రశ్నించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని కాకతీయ యూనివర్సిటీని పట్టించుకున్న పాపాన పోలేదని నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పించలేదని ప్రభుత్వ కాలేజీలను కనీస వసతులు లేకుండా చేసిన దుర్మార్గులు టిఆర్ఎస్ నేతలని అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు కాలేజీల యజమాన్యాలతో కుమ్ముకై విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారని అన్నారు. అడ్డగోలుగా ప్రైవేట్ యూనివర్సిటీలను, మెడికల్ కాలేజీలను తన అనుచరులకు కట్టబెట్టి కోట్లాది రూపాయలు దోచుకున్న దౌర్భాగ్యులు టిఆర్ఎస్ నేతలని దుయ్యబెట్టారు. తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ నేతలను క్షమించరని వారు చేసిన పాపాలకు పుట్టగతులు ఉండన్నారు. తెలంగాణలో వారు చేసింది దాడులు,దౌర్జన్యాలు, దోపిడీలు,భూకబ్జాలు తప్ప చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. సిగ్గు, శరం చంపుకొని టిఆర్ఎస్ నేతలు సభకు రావాలని ప్రజల దగ్గరికి వెళ్లి కాళ్ల వేల పడుతున్నారని పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఎవరు టిఆర్ఎస్ సభకు వెళ్లారని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తే సహించే లేదని మండిపడ్డారు. స్థానిక సంస్థలతో టిఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోతుందని ఆయన జోష్యం చెప్పారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తనుగుల సందీప్, మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన శ్యామ్, యూత్ నాయకులు మార్త కేదారే, రామకృష్ణ,వడ్డేపల్లి వేణు,రమేష్, శ్రీశైలం,రాజు తదితరులు పాల్గొన్నారు.



## బుద్ధ బసవ అంబేద్కర్ సిద్ధాంతాలతో అదూరు దేవరాజ్




**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

శుక్రవారం రోజు బుద్ధ బసవన్న అంబేద్కర్ ఆశీస్సులతో బెంగళూరు రూరల్ జిల్లా దేవనహళ్లి తాలూకా మహిళా నాయకురాలి మమత. జి సహకారంతో, హెబ్బాళ్ మునిరాజ్ ముంకంద, విశ్వనాథపుర శ్రీనివాస్, హాలేహళ్లి పరమేష్, దేవనహళ్లి భవ్య దేవనహళ్లి హారోహళ్లి మాల సహకారంతో. నా తల్లిదండ్రులు అత్త మరియు తండ్రి కావేరప్ప అలియాస్ కావేరి.డి., ఆదూర్ దేవరాజ్.కె ఆధ్వర్యంలో 16 ఏళ్ల ప్రజా విముక్తి ఉద్యమ నాయకుడు అత్యంత తెలివైన, అద్భుతమైన నాయకుడు, పేదలకు ఆశాజ్యోతి, నాయకుడు అదూర్ దేవరాజ్.కె బెంగుళూరు రూరల్ జిల్లా, దేవనహళ్లి తాలూకా, బస్టాండ్ దగ్గర, కలెక్టర్ ఆఫీస్ ముందు దగ్గర, నూతన బుద్ధ ఎంటర్ ప్రైజెస్ కార్యాలయాన్ని శుక్రవారం రోజు ప్రారంభించారు. ఇది బుద్ధ బసవన్న అంబేద్కర్ దీవెన అని తెలిపారు.

## యువత దండులా కదలిరండి

**బీఆర్ఎస్ మండల కన్వీనర్ తంపుల మోహన్**

**ఐనవోలు :(జై భీమ్ న్యూస్)**



ఐనవోలు మండలంలోని కాలనీలు, బస్తీల్లో పార్టీ జెండా ఎగురవేసి ఆవిర్భావ సభకు దండులా కదిలిరావాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ తంపుల మోహన్ పిలుపునిచ్చారు. నేడు జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ తెలంగాణ ప్రజల ఇంటి పండుగ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు...బిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ సభకు ఐనవోలు మండలంలోని బిఆర్ఎస్ సైనికులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలనీ ఐనవోలు మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తంపుల మోహన్ పిలుపునిచ్చారు. ఈ సభ కోసం దేశం మొత్తం ఎదురుచూస్తుంది. ఇంత పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంటుందని అభివర్ణించాడు. రామాయణంలో రాముని కోసం రామదండు లంకకు ఏవిధంగా బయలుదేరిందొ అదేవిధంగా మన అధినేత కెసిఆర్ కోసం మన గులాబీదండు బయలుదేరాలని పిలుపునిచ్చారు.కెసిఆర్ సందేశం కోసం యావత్ తెలంగాణ సమాజం ఎదురుచూస్తుందనారు.420 హామీలతో ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన కాంగ్రెస్ కు ఈసభతో ఓనుకు పుట్టించాడు.జాతీయ పార్టీలతో తెలంగాణకు ఒరిగిందేమిలేదనాడు తెలంగాణ కోసం పుట్టిన మన పార్టీతోనే తెలంగాణకు అభివృద్ధి సాధ్యమనాడు మన రాష్ట్రం- మన పార్టీ అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## పోలీసుల అదుపులో 450మంది పైగా అక్రమ వలసదారులు



అహ్మదాబాద్: అహ్మదాబాద్‌లో 450 మందికి పైగా అక్రమ వలసదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం తెల్లవారుజామున నగరంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన కూంబింగ్ ఆపరేషన్ తర్వాత అదుపులోకి తీసుకున్నట్లు పోలీస్ క్రైమ్ బ్రాంచ్ డిప్యూటీ కమిషనర్ అజిత్ రాజియాన్ తెలిపారు.వీరిలో ఎక్కువ మంది బంగ్లాదేశ్ నుండి వచ్చినవారు ఉన్నట్లు తెలిపారు. “450 మందికి పైగా అక్రమ వలసదారులు, ఎక్కువగా బంగ్లాదేశ్ నుండి వచ్చిన వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాము. చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా దొరికితే, వారిని బహిష్కరిస్తాము” అని ఆయన అన్నారు. ఈ ఆపరేషన్‌ను అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్, ఆర్థిక నేరాల విభాగం మరియు జోన్ 6, పోలీసు ప్రధాన కార్యాలయానికి చెందిన పోలీసు సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారని రాజియాన్ చెప్పారు. విచారణ నిమిత్తం వీరిని కంకారియా ఫుట్‌బాల్ మైదానంలో ఉంచినట్లు ఆయన చెప్పారు.

## పాక్ జాతీయులను గడువులోగా పంపండి

న్యూఢిల్లీ : గడువులోగా పాకిస్తానీయులందరూ దేశం విడిచి వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదేశించారు. శుక్రవారం నాడు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన ఫోన్ చేసి మాట్లాడారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సార్క్ వీసా పొడిగింపు పథకం కింద గతంలో చాలామంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలు కల్పించారు. తాజా పరిణామాల నేపథ్యంలో వారందరూ 48గంటల్లోగా దేశాన్ని విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీ అయ్యాయి. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలతో కేంద్ర హెూం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 27వ తేదీలోగా పాక్ జాతీయుల వీసాల రద్దయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీర్ఘకాల వీసాలు, దౌత్య, అధికారిక వీసాలు మినహా పాక్ జాతీయులందరికీ జారీ అయిన వీసాలను ప్రభుత్వం రద్దు చేసింది. 27నుండి ఇవి అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకుంది. మెడికల్ వీసాలు 29వరకు మాత్రమే అమల్లో వుంటాయి. పాకిస్తాన్‌కు ఒక చుక్క నీరు కూడా వెళ్లకుండా వుండేలా చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్ తెలిపారు. సింధు నది నుండి ఒక్క చుక్కను కూడా పాక్‌ను చేరబోనివ్వబోమని ఆయన ఎక్స్‌లో శుక్రవారం పోస్టు పెట్టారు.




## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు విచారణ (సర్వే), నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి**
**ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ పొడిగించిన ప్రక్రియను వేగవంతం చెయ్యాలి**
**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇందిరమ్మ ఇండ్ల సర్వే, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల మండలాల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ సంబంధిత అధికారులు, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారిలతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను నేరవేరుస్తోందని పేర్కొన్నారు. మోడల్ హౌస్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అలాగే బేస్మెంట్ కట్టడం పూర్తైన వాటికి సంబంధించి ఇంటి బేస్మెంట్ చిత్రాలను తీసి యాప్ లో నమోదు చేయాలని, తదుపరి నిర్మాణానికి రూ. లక్ష మంజూరు చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో సర్వే పక్కా సమాచారం సేకరించాలని, అర్హులైన లబ్ధిదారులు లిస్ట్ సిద్ధం చేయాలని సూచించారు. వెరిఫికేషన్ ఫామ్ ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా పక్కా సమాచారం వ్రాయాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీ ప్రకారం కేటాయించిన జాబితా కచ్చితంగా క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వేను ప్రత్యేక అధికారులు సూపర్వైజ్ చెయ్యాలని ప్రతీ రోజూ నివేదికలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా దరఖాస్తులను పరిశీలించి, యూనిట్స్ ప్రకారం వేరు వేరుగా సిద్ధం చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ పొడిగించిన ప్రక్రియను వేగవంతం చేయాలనీ ఫీజు చెల్లించిన వారికి ప్రోసిడింగ్ కాపీలు మంజూరు చేయాలని, మిగిలిన వారికి స్వయంగా ఫోన్, చేసి పొడిగించిన ఎల్ఆర్ఎస్ పథకం సబ్సిడీని వినియోగించుకోనేల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, గృహ నిర్మాణ పీడీ రాజయ్య, డీఆర్డిఓ పిడి మధుసూదన్ రాజు, డీసీఓ వెంకటేశ్వర్లు,బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, మండలాల ప్రత్యేక్య అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## 29న వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో మన పండుగలు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఈ నెల 29న వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మన పండుగలు పేరుతో కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ చైర్మన్ మొహమ్మద్ సిరాజుద్దీన్, అధ్యక్షులు ఆచార్య సురేష్ లాల్, ప్రధాన కార్యదర్శి శ్రీపాద సుధాకర్ రావు, కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది, రంజాన్, మహావీర్ జయంతి, శ్రీరామ నవమి, అంబేద్కర్ జయంతి, గుడ్ ఫ్రైడే, ఈస్టర్ ఫెస్టివల్ తదితర పండుగలను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో మత సామరస్యానికి ప్రతీకగా మన పండుగలు పేరుతో కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగ వస్తుందని అందులో భాగంగా ఈ నెల 29 సాయంత్రం 5.30 గంటలకు హనుమకొండ నయీంనగర్ లోని వాగ్దేవి డిగ్రీ కళాశాల ఆవరణలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భిన్న మతాల వంటకాలతో పీస్ ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమాజ సేవ చేస్తున్న అయిదుగురికి శాంతి మిత్ర బిరుదుల ప్రదానం ఉంటుందని ఇందులో హిందూ,ముస్లిం,సిక్కు,క్రైస్తవులకు ఒక్కొక్కరికి బిరుదు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు,సామాజికవేత్తలు, మేధావులు, విద్యావేత్తలు, కళాకారులు, తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ మహా సభకు భారీగా పోలీస్ బందోబస్త్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**




ఎల్కతుర్తి లో నిర్వహించబడే బిఆర్ఎస్ రజతోత్సవ మహా సభకు భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతోంది. 1100 మందికి పైగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో ఇద్దరు డీసీపీలు, ఇద్దరు అదనపు డిసీపీలు, 8మంది ఏసీపీలు, 28మంది ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఐలు,66 ఎస్. ఐలు, 137 ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్ళు, 511కానిస్టేబుళ్ళు, 200 హెూంగార్డ్స్ తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# యూజర్లకు గూగుల్ కీలక హెచ్చరిక..!




ఇటీవల కాలంలో జీమెయిల్ వినియోగించిన వారంటూ ఎవరూ ఉండటం లేదు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఇలా అన్ని రంగాల్లో ఉన్న వారూ జీమెయిల్ వాడటం అనివార్యం అవుతోంది. అయితే అలాంటి యూజర్లందరికీ ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ కీలకమైన హెచ్చరికను చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 1.8 బిలియన్ల మంది జీమెయిల్ వినియోగదారులందరూ చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. జీమెయిల్ ఖాతాలపై సైబర్ దాడులు జరిగే అవకాశాలున్నాయని వివరించింది. జీమెయిల్ లోని కొన్ని సాంకేతిక లోపాలను క్యాష్ చేసుకున్న సైబర్ నెరగాళ్లు దాడులకు పాల్పడినట్లు తాము గుర్తించినట్లు పేర్కొంది. గూగుల్ ఫోన్ కాల్స్, ఫాలో అప్ ఈ-మెయిల్స్ మీరు గుర్తించలేని విధంగా వారు ఏఐ సాయంతో పంపిస్తున్నారని, వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిషింగ్ లింక్ లపై క్లిక్ చేయొద్దని హెచ్చరించింది. జీమెయిల్ పై సైబర్ దాడిని గుర్తించిన గూగుల్ వెంటనే సెక్యూరిటీ అప్ డేట్ ను రిలీజ్ చేసింది. వెంటనే జీమెయిల్ యూజర్లు తమ పాస్ వర్డ్ లను వాడటం మానేయాలని సూచించింది. పాస్ వర్డ్ ఛేంజ్ చేసుకోవాలని సూచించింది. కొన్ని ఆన్ లైన్ రిపోర్టుల ప్రకారం సైబర్ నేరగాళ్లు జీమెయిల్ అకౌంట్లను హ్యాక్ చేసి, పాస్ వర్డ్ లను, పాస్ వర్డ్ రికవరీ ఆప్షన్లను మార్చేస్తున్నారు. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ డేంజరస్ లింక్ లపై క్లిక్ చేయొద్దని గూగుల్ హెచ్చరించింది. అయితే ఒకవేళ మీ పాస్ వర్డ్ మారిపోయినా.. రికవరీ ఫోన్ నంబర్ లేదా.. రికవరీ ఈ-మెయిల్ ద్వారా దానిని సెట్ అప్ చేయొచ్చని సూచించింది. ఈ సైబర్ దాడి ముందుగా ఈ డెవలపర్ పై జరిగింది. తన అకౌంట్ కు లీగల్ నోటీసు జారీ అయ్యిందని పేర్కొంటూ గూగుల్ నుంచి ఈ మెయిల్ వచ్చిందని, ఆ మెయల్ కింద నో రిప్లై అని కూడా రావడంతో అచ్చం ఈమెయిల్ అధికారిక మెయిల్ అనే ఆ డెవలపర్ అనుకున్నారు. అందుకే డీకేఐఎం(డోమైన్ కీస్ ఐడెంటిఫైడ్ మెయిల్) సిగ్నేచర్ కూడా ఉండటంతో ఆ వ్యక్తి అది జీమెయిల్ రెగ్యూలర్ సెక్యూరిటీ హెచ్చరిక అని నమ్మారు. నిజానికి హ్యాకర్లు గూగుల్ వ్యవస్థలోని ఓ టెక్నికల్ లోపాన్ని ఆసరాగా చేసుకొని అథంటికేషన్ కలిగిన మెయిల్ గా దానిని పంపారు. దీని ఉద్దేశం ఏమిటంటే యూజర్ల నుంచి లాగిన్ వివరాలను దొంగిలించడం.. ఆ తర్వాత వ్యక్తిగత డేటాను హ్యాక్ చేయడం.

## రోడ్లపై పాదచారులు, వాహనదారులకు ఇక ఆ సమస్య ఉండదు..!

రోడ్లపై వెళ్లాలంటే చెవులు పగిలిపోయే పరిస్థితి. ముఖ్యంగా నగరాల్లో ట్రాఫిక్ సమయాల్లో హారన్ల హెూరు విసిగిస్తుంటుంది. రణగొణ ధ్వనులతో విపరీతమైన శబ్ద కాలుష్యంతో తలనొప్పి. అయితే ఈ పరిస్థితిలో మార్పు తీసుకొచ్చేందుకు కేంద్రం కొత్త సంస్కరణల దిశగా అడుగులు వేస్తోంది. ఇకపై వాహనాలకు హారన్ల సౌండ్ మారిపోనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. విచిత్రమైన, విసుగు తెప్పించే శబ్దాలు చేసే హారన్లను పూర్తిగా నిషేధించనున్నట్లు పేర్కొన్నారు. వాటి స్థానంలో మన భారతీయ సంప్రదాయ సంగీతాన్ని జోడించనున్నట్లు ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన సూచన ప్రాయంగా తెలిపారు. ప్రస్తుతం ఉన్న వాహనాలు హారన్లు చెవులకు చిల్లులు పడే విధంగా శబ్దాలు చేస్తున్నాయి. వాటి వల్ల ఇతరులకు ఇబ్బందికరంగా మారడంతో పాటు శబ్దకాలుష్యం కూడా ఏర్పడుతోంది. అందుకే ఆ హారన్ సౌండ్ల స్థానంలో మన సంగీత పరికరాలైన తబలా, వయోలిన్, ఫ్లూట్, హార్మోనియం వంటి వాయిద్యాల శబ్దాలను పరిశీలిస్తున్నట్లు గడ్కరీ చెప్పారు. తొలి దశలో కార్లలో ఈ కొత్త ప్రతిపాదనను అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈమేరకు త్వరలోనే కార్లు తయారీదారులతో ప్రత్యేక సమావేశమై చర్చించనున్నట్లు వివరించారు. మన దేశంలో ఆటోమోబైల్ మార్కెట్ రోజుకీ రోజుకీ విస్తరిస్తోంది. 2014లో రూ. 14లక్షల కోట్లు ఉన్నమార్కెట్ వాల్యూ.. ఇప్పుడు రూ. 22లక్షల కోట్లకు చేరుకుంది. దీని సాయంతో జపాన్ ని కూడామనం బీట్ చేసి ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆటోమోబైల్ మార్కెట్ గా అవతరించాలమని కేంద్ర మంత్రి గడ్కరీ ప్రకటించారు. తొలి రెండు స్థానాల్లో అమెరికా, చైనా ఉన్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, కార్ల వినియోగం గణనీయంగా పెరగడంతో పాటు వాటి ఎగుమతులు కూడా అధికమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఆటోమొబైల్ పరిశ్రమ వృద్ధి చెందుతున్న పరిస్థితుల్లో శబ్దకాలుష్యం కూడా గణనీయంగా పెరిగిపోతోంది. ముఖ్యంగా మెట్రో నగరాల్లో పరిస్థితి చేయిదాటిపోతోంది. దీని కారణంగా జనాలకు పలు రోగాలు కూడా చుట్టుముడుతున్నాయి. కర్ణభేరి దెబ్బతిని వినికిడి శక్తి లోపిస్తోంది, మానసిక ఆందోళన, ఒత్తిళ్లు, గుండె సంబంధిత సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయి.



# సారు "స్టైలే" వేరు..






**సార్ తలుచుకుంటే సాధించినది ఏదీ లేదు**
**పేరుకే 100శాతం దివ్యాంగుడు.... సాహసంలో మాత్రం సాటిలేని మొనగాడు**
**ఒంటరి సాహసం చేయడం సార్ కు వెన్నుతో పెట్టిన విద్య**
**పరిశోధనలో వారం రోజులపాటు నిర్వహించిన తరగతులు అమోఘం**
**పరిశోధన అభివృద్ధిని విశ్వవిద్యాలయానికి కండ్లకు అద్దినట్టు చూపించారు**
**సారు మామూలు దివ్యాంగుడే.... సారు సాహసాలు ఊహకందవు**
**పరిశోధ,నా శిక్షణ తరగతుల నిర్వహణ పట్ల ఆచార్య పిఎసార్ ను అభినందించిన రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యా బోధనలు, పరిశోధన బోధనలు గడ్డు కాలంలో కొనసాగించబడుతుండగా తనదైన స్టైల్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగాధిపతి ఆచార్య "పీఎస్ఆర్" వారం రోజులపాటుగా పరిశోధనా పద్ధతులు తరగతులు నిర్వహించి ప్రాముఖ్యమైన అంశాలను పరిశోధకులకు అవగాహన కల్పించే విధంగా ఎవరి సహాయం, ఎవరి ప్రోద్బలం లేకుండా కేవలం విభాగ పరిశోధకుల సహకారంతో అద్భుతాలు నెలకొల్పారు. పట్టుదల ఉంటే సాధించనిది ఏమీ లేదంటూ 100శాతం దివ్యాంగుడైన ఆచార్య పిఎస్ఆర్ పరిశోధన అవగాహన తరగతులను కండ్ల ముందు చేసి నిరూపించారు. మొదటి తరం ఆచార్యులైన 88 సంవత్సరాల వయసు కలిగిన విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎం. కిష్టయ్య పరిశోధన అవగాహన తరగతులలో ప్రత్యేకంగా ఆకర్షనీయంగా నిలవడం వారం రోజులపాటు నిర్వహించబడిన తరగతులకు ఆశీర్వాదంగా నిలిచింది. ఈనెల 21 వ తారీఖున మొదలుకొని 26 తారీకు వరకు వరుసగా పలు అంశాల పట్ల పరిశోధన రంగంలో అవగాహన కలిగిన నిష్ణాతులైన విశ్రాంత ఆచార్యులచే పరిశోధకులకు పరిశోధన అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ అందులో భాగంగా మొదట తరానికి చెందిన విశ్రాంత ఆచార్యులైన ఎం కిష్టయ్య ప్రకృతి ప్రాముఖ్యత సాంఘిక సామాన్య పరిశోధన అనే అంశం మీద పరిశోధక విద్యార్థులకు అవగాహన కల్పించారు. రెండవ తరం ఆచార్యులైన జి. శ్రీనివాస్ రెడ్డి సమస్యలు వాటి అభ్యంతరాలు అనే అంశంపై పరిశోధక విద్యార్థులకు అవగాహన కల్పించారు. మూడవ తరం ఆచార్యులైన జి.రామేశ్వరం పరిశోధన అంశాల ఎన్నిక అనే అంశంపై పరిశోధక విద్యార్థులకు అవగాహన కల్పించారు. నాలుగవ తరం ఆచార్యులైన పి నరసింహారావు పరిశోధన సిద్ధపాటు అనే అంశంపై అవగాహన కల్పించారు. డేటా కలెక్షన్ పద్ధతులు, స్టాటస్టికల్ విధానాల ఉపయోగాలపై విశ్రాంత ఆచార్య ఏ. సదానందం పరిశోధక విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాటా సమూహం పద్ధతులపై డాక్టర్ ఏ శ్రీనివాసులు పరిశోధక విద్యార్థులకు అవగాహన కల్పించారు. జాతీయస్థాయి సాంఘిక సామాన్య సమస్యలు వాటి సవాళ్లు అనే అంశంపై విశ్రాంత ఆచార్యులు వి. శోభ పరిశోధక విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాంఘిక సామాన్య పరిశోధనలో వెనుకబాటు తనానికి గల కారణాలు సమకాలపూ అనాలసిస్ అనే అంశంపై ఆచార్య పి నరసింహారావు పరిశోధక విద్యార్థులకు అవగాహన కల్పించారు. డేటా కలెక్షన్స్ ఇంటర్వ్యూ పర్యవేక్షణ, ప్రశ్నార్థకపు పద్ధతులు, నమూనాల సేకరణ పద్ధతులు అనే అంశంపై ఉదయము , మధ్యాహ్నము రెండు భాగాలుగా, పరిశోధక విద్యార్థులకు ఆచార్య పి. నరసింహారావు పరిశోధక విద్యార్థులకు అవగాహన కల్పించారు. రిపోర్ట్ రైటింగ్ అనే అంశంపై ఉదయము, మధ్యాహ్నము రెండు భాగాలుగా ఆచార్య సిహెచ్. బలరాములు పరిశోధక విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ విధంగా వారం రోజులపాటు నిర్వహించబడిన పరిశోధనా పద్ధతులు తరగతులు వల్ల పరిశోధక విద్యార్థులకు పరిశోధన రంగంలో అత్యధికమైన లాభం చేసినట్లుగా పరిశోధక విద్యార్థులు భావిస్తున్నారు. పరిశోధన అభివృద్ధిని విశ్వవిద్యాలయానికి ఆదర్శంగా నిలిపే క్రమంలో కండ్ల కద్దినట్టు చూపించే విధంగా ఆచార్య పిఎస్ఆర్ ఎంతో కష్టపడ్డారని విభాగ అధ్యాపకులు, విశ్రాంత ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు అంటున్నారు. క్రమశిక్షణ కలిగిన సమయపాలన పాటిస్తూ అధునాతన అంశాల పట్ల పరిశోధనకు అవగాహన కల్పించే విధంగా బాటలు వేసిన నవయువ దివ్యంగా ఆచార్యులు ఆచార్య పీఎస్ఆర్ ను విశ్రాంత ఆచార్యులు ఘనంగా అభినందించారు. ప్రధానంగా పేర్కొనవలసిన అంశంగా సారు విభాగ్యపతిగా 2019లో బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు విభాగంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ఒక్కొక్కటిగా అభివృద్ధి చేస్తుండడం విభాగ అభివృద్ధికి దోహదపడగల గొప్పతనంగా భావించాలి. ప్రధానంగా విభాగంలో సీసీ కెమెరాలు నిర్వహించడం, ర్యాంపులు కట్టించడం, గార్డెన్స్ను ఏర్పాటు చేయడం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం, అన్నిటికన్నా మించి పరిశోధన పరంగా అకాడమిక్ అంశాలుగా దినదినాభివృద్ధితో బలోపేతం చేయడం, ఆచార్య పిఎస్ఆర్ ప్రత్యేకతలు. ఎక్స్టెన్షన్ లెక్చర్ తరగతులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు విద్యార్థులకు, పరిశోధకులకు విద్యా పరిశోధన పరంగా ఏ విధంగా అభివృద్ధిని కొనసాగించుకోవాలో దగ్గరుండి సహాయపడుతున్నారు. సారు ఆదేశిస్తే విద్యార్థులు, పరిశోధకులు గీత దాటకుండా తూచా తప్పకుండా పాటించే క్రమాన్ని విభాగంలో కొనసాగిస్తున్నారు. మధ్య మధ్యలో విభాగ అభివృద్ధిని ఓర్వలేక .తట్టుకోలేక. కొంతమంది అసాంఘిక శక్తులు, కొంతమంది కుహన శక్తులు, కొంతమంది విభాగ విద్రోహ శక్తులు, పరిపరి విధాలుగా ఎదుర్దాడులకు పాల్పడుతూ, ఆచార్య పిఎస్ఆర్పై విరుచుకుపడుతూ వేధింపులకు అవమానాలకు, భయభ్రాంతులకు గురిచేస్తున్నప్పటికీ కూడా పట్టువదలని విక్రమార్కుడిలా విభాగం అభివృద్ధికి కట్టుబడుతున్నారు. ఆశయం గొప్పదైతే అద్భుతాలను అలవోకగా సృష్టించి సాధించగలం అనే ప్రాథమిక సూత్రాలకు ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య పెదమళ్ళ శ్రీనివాసరావు చక్కని సంపూర్ణ ఉదాహరణగా కాకతీయ విశ్వవిద్యాలయంలోనే కాకుండా బయటి సమాజంలో కూడా గర్వించే విధంగా చర్చించుకుంటున్నారు. ఎన్ని అడ్డంకులను ఎదుర్కొనైనా విభాగ అభివృద్ధికి కట్టుబడి ఉండడమే తన జీవిత లక్ష్యం అంటూ ఆచార్య పిఎస్ఆర్ ముందుకు సాగుతున్నారు. ఆచరణకు సాధ్యం కానీ విధివిధానాలను కష్టతరమైన కాలంలో సాధ్యం చేయడం కోసం పి ఆచార్య పిఎస్ఆర్ లాంటి క్రమశిక్షణ కలిగిన వ్యక్తిత్వాన్ని సరైన పద్ధతిలో ఉపయోగించుకోగలిగితే విభాగానికే కాకుండా విశ్వవిద్యాలయానికి ఎంతో మేలు జరుగుతుందని గతంలో తను నిర్వహించిన పదవులలో చూపించిన క్రమశిక్షణ, అవినీతి నిర్మూలన, సమయపాలన తన గొప్పదనంగా చూపిస్తున్నాయి. వారం రోజులపాటు అద్భుతమైన పరిశోధన పద్ధతులకు చెందిన తరగతులు నిర్వహించిన ఆచార్య పీఎస్ఆర్ను కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. రామచంద్రం. కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధి విభాగ అధికారి ఆచార్య వాసుదేవ రెడ్డి పరిశోధకులు, విద్యార్థులు అందరి సమక్షంలో మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ పరిశోధనా పద్ధతుల తరగతుల చివరి రోజున సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన రిజిస్టార్ ఆచార్య పి .రామచంద్రం, ఆచార్య ఎన్ వాసుదేవ రెడ్డిని, విభాగం తరపున ఆచార్య పిఎస్ఆర్ ఘనంగా సన్మానించారు.

# 'ఆ' పిటిషన్లను తోసిపుచ్చండి

**వక్ఫ్ సవరణ చట్టాన్ని సుప్రీంలో సమర్థించుకున్న కేంద్రం**

న్యూఢిల్లీ : వక్ఫ్ (సవరణ) చట్టం, 2025 చెల్లుబాటును సవాలు చేస్తున్న పిటిషన్లను తోసిపుచ్చాలని కేంద్రప్రభుత్వం శుక్రవారం సుప్రీం కోర్టును కోరింది. రాజ్యాంగబద్ధంగా చెల్లుబాటు అవుతుందని భావిస్తున్నందున ఈ చట్టంపై స్టే విధించలేరని పేర్కొంది. 1,332 పేజీల ప్రాథమిక కౌంటర్ అఫిడవిట్‌ను అందచేసిన ప్రభుత్వం వివాదాస్పదమైన ఈ చట్టాన్ని పూర్తిగా సమర్థించుకుంది. 2013 తర్వాత, దిగ్భ్రాంతి కలిగించే రీతిలో ఏకంగా 20లక్షల హెక్టార్ల (కచ్చితంగా 20,92,072.536 ఎకరాలు) కు పైగా భూములు వక్ఫ్ భూమిగా చేర్చబడ్డాయని పేర్కొంది. మొఘల్ శకానికన్నా ముందు, స్వాతంత్ర్యం ముందు నాటి కాలం, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత్‌లో మొత్తంగా 18,29,163.896 ఎకరాల భూములు వక్ఫ్ భూములుగా మారాయని అఫిడవిట్ పేర్కొంది. గతంలోని నిబంధనలను దుర్వినియోగం చేసి ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించు కున్నారని పేర్కొంది. మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ షేర్షా సి.షేక్ మొహియుద్దీన్ ఈ అఫిడవిట్ దాఖలు చేశారు. "చట్టబద్ధమైన నిబంధనలను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రాజ్యాంగ న్యాయస్థానాలు నిలిపివేయ బోవని, ఆ అంశాన్ని తుదికంటా నిర్ణయిస్తాయని చట్టంలో ఒక స్పష్టమైన వైఖరి వుంది. పార్లమెంట్ చేసిన చట్టాలకు రాజ్యాంగబద్ధత వుంటుందనే భావన వుంది." అని అఫిడవిట్ పేర్కొంది. మతపరమైన స్వేచ్ఛ వంటి ప్రాధమిక హక్కులను లాక్కునేలా సవరణలు చేశారనే తప్పుడు ప్రాతిపదికలపై ఈ పిటిషన్లు దాఖలయ్యాయని ఆ అఫిడవిట్‌లో కేంద్రం పేర్కొంది. కావాలంటే శాసన సామర్థ్యం, ప్రాధమిక హక్కుల ఉల్లంఘన వంటి అంశాల ప్రాతిపదికన రాజ్యాంగంలోని 32వ అధికరణ కింద న్యాయస్థానాలు ఒక చట్టాన్ని సమీక్షించవచ్చని తెలిపింది. ప్రధాన రాజకీయ పార్టీల సభ్యులతో ఏర్పాటు చేసిన పార్లమెంటరీ ప్యానెల్‌తో కూలంకషంగా, విశ్లేషణాత్మకంగా, సమగ్రంగా అధ్యయనం జరిపిన తర్వాతనే ప్రభుత్వం ఈ సవరణలు చేసిందని ఆ అఫిడవిట్ పేర్కొంది. మతపరమైన స్వయంప్రతిపత్తిని ఉల్లంఘించకుండా, విశ్వసనీయులు, సమాజం పెట్టిన నమ్మకాన్ని పరిరక్షించుకునే పద్ధతిలో వక్ఫ్ వంటి మతపరమైన సంస్థలను నిర్వహించేందుకు హామీ కల్పిస్తూ పార్లమెంట్ తన పరిధిలో చర్యలు తీసుకుందని పేర్కొంది.



# జదీ కోచ్ పై మండిపడుతున్న కింగ్ కోహ్లీ!



ఐపీఎల్ 2025 సీజన్‌లో బెంగళూరులో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) జట్టు రాజస్థాన్ రాయల్స్‌పై 11 పరుగుల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో ఒక ఆసక్తికరమైన దృశ్యం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. మ్యాచ్ మధ్యలో =జదీ బ్యాటింగ్ కోచ్ దినేష్ కార్తీక్ మరియు ప్రధాన కోచ్ ఆండీ ఫ్లవర్ లాంగ్-ఆన్ బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న విరాట్ కోహ్లీకి ఏదో సూచన ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే, కోహ్లీ ఆ సూచనను తిరస్కరించి, చేతులు ముడుచుకుంటూ తన అసహనాన్ని వ్యక్తపరిచాడు. ఈ దృశ్యం కెమెరాలకు చిక్కి సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అయింది. ఈ సంఘటనతో విరాట్ కోహ్లీ, దినేష్ కార్తీక్ మధ్య ఏదైనా విభేదాలున్నాయా అన్న ఊహాగానాలు మొదలయ్యాయి. కానీ మ్యాచ్ అనంతరం జరిగిన ప్రసంగంలో దినేష్ కార్తీక్ మాత్రం కోహ్లీని ప్రశంసలతో ముంచెత్తాడు. =జదీ డ్రెస్సింగ్ రూమ్‌లో మాట్లాడిన కార్తీక్, "మాటలు చెప్పడం కష్టం. అతనికి ఉన్న ఆకలి, నిబద్ధత అద్భుతమైనవి. 18 సంవత్సరాలు ఐపీఎల్ ఆడటం ఒక విషయం, కానీ అంతకాలం స్థిరంగా ప్రదర్శన ఇవ్వడం వేరే విషయం. కోహ్లీ తన దృష్టిని ఒక్క లక్ష్యంపై సారించగలడని, పరిస్థితులపై తనకు బలమైన అర్థం ఉందని ఇది చూపిస్తుంది" అని అన్నారు. అలాగే, "బెంగళూరులో జరిగిన మొదటి మూడు మ్యాచుల్లో అతను నాకు రెండు విషయాలు చెప్పాడు - ఒకటి, అతను కొంత ఎక్కువ ఆలోచించి ఉండేవాడని, రెండవది అభిమానులు అతని బ్యాటింగ్ చూడటానికి మైదానానికి వస్తారన్న స్పష్టత అతనిలో ఉంది. అది అతని ప్రవర్తనలో స్పష్టంగా కనిపిస్తుంది" అని చెప్పారు. ఆ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 42 బంతుల్లో 70 పరుగులు చేయగా, దేవదత్ పడిక్కల్ 27 బంతుల్లో 50 పరుగులతో సహాయపడాడు. వీరిద్దరి మధ్య 95 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. ఆర్‌సిబి 20 ఓవర్లలో 205 పరుగులు చేసి మంచి స్కోరు నిలబెట్టింది. ప్రత్యర్థి రాజస్థాన్ రాయల్స్ చివరి దశలో విజయానికి సమీపించినప్పటికీ, ఆస్ట్రేలియన్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ వేసిన పెనాల్టిమేట్ ఓవర్‌లో రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. ఆ ఓవర్‌తో ఆట గమనాన్ని ఆర్‌సిబి వైపు మళ్లించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. ఈ విజయం =జదీకి ఈ సీజన్‌లో హోం గ్రౌండ్ అయిన చిన్నస్వామి స్టేడియంలో వచ్చిన తొలి గెలుపు. గత మూడు మ్యాచ్‌ల్లో ఇదే వేదికపై ఓడిపోయిన ఆర్‌సిబి చివరకు హోమ్ గ్రౌండ్‌లో అభిమానుల ఎదుట విజయం సాధించి ఊపును అందుకుంది.




## ఏడాదికే కెరీర్ క్లోజ్

భారత క్రికెట్ దిగ్గజం వీరేంద్ర సెహ్వాగ్ 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి కీలక సలహా ఇచ్చాడు. వైభవ్ సూర్యవంశీ ప్రస్తుత ఐపీఎల్ (ఖూా) 2025లో అరంగేట్రంతో అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా రికార్డుల్లోకి ఎక్కాడు. తన ఐపీఎల్ కెరీర్‌లోని మొదటి బంతికే సిక్స్ కొట్టడంతో టాక్ ఆఫ్ ది నేషన్‌గా మారాడు. ఖూా 2025 మెగా వేలంలో వైభవ్‌ను రాజస్థాన్ రాయల్స్ రూ. 1.1 కోట్లు చెల్లించి జట్టులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. అతి చిన్న వయసులోనే ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేసి చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం వార్తల్లో నిలుస్తున్నాడు. ఈ 14 ఏళ్ల బాలుడు టీం ఇండియా స్టార్ ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ బంతిని సిక్స్ కొట్టడం ద్వారా తన ఐపీఎల్ కెరీర్‌ను ప్రారంభించాడు. చాలా మంది భారత దిగ్గజాలు ఈ చిన్నోడిపై ప్రశంసలు కురిపించాడు. చాలామంది అతన్ని టీం ఇండియా తదుపరి సూపర్ స్టార్ అని కూడా పిలుస్తున్నారు. అయితే, ఇప్పుడు దిగ్గజ భారత ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అతనికి ఒక కీలక సలహా ఇచ్చాడు. ఇది అతనికి ప్రారంభం మాత్రమే అంటూ సెహ్వాగ్ వైభవ్‌కు సలహా ఇచ్చాడు. ఈ ప్రారంభంతో వైభవ్ సంతోషంగా ఉండకూడదని అభిప్రాయపడ్డాడు. అతను ఎక్కువ కాలం ఆడాలని లక్ష్యంగా పెట్టుకోవాలంటూ సూచించాడు. ఇటీవల, క్రిక్‌బజ్‌లో మాట్లాడిన సెహ్వాగ్, 'మంచి ప్రదర్శనకు ప్రశంసలు అందుకుంటారని, బాగా రాణించనందుకు విమర్శలు వస్తాయని తెలుసుకోవాలి. మైదానంలోకి ప్రవేశిస్తే, ఎంతో కంట్రోల్‌గా ఉండాలి. ఒకటి లేదా రెండు మ్యాచ్‌లతో కీర్తి పొందిన చాలా మంది ఆటగాళ్లను నేను చూశాను. అప్పుడే వారంతా స్టార్ ప్లేయర్‌లు అయ్యారని భావిస్తే, అంతకన్నా పొరపాటు ఉండదు' అంటూ చెప్పుకొచ్చాడు. విరాట్ కోహ్లీ నుంచి నేర్చుకోవాలని సెహ్వాగ్ వైభవ్‌ను కోరాడు. 'విరాట్ కోహ్లీని చూడు' అంటూ చెప్పుకొచ్చాడు. 'కోహ్లీ 19 సంవత్సరాల వయసులో అరంగేట్రం చేశాడు. ఇప్పుడు 18 సీజన్లుగా ఆడుతున్నాడు. వైభవ్ ఈ లక్ష్యాన్ని మనసులో ఉంచుకోవాలి. కానీ, అతను తన మొదటి బంతికి సిక్స్ కొట్టి కోటి రూపాయలు సంపాదించడం వల్లే ఈ స్థానాన్ని సాధించానని అనుకుంటే, బహుశా అతను తరువాతి సీజన్‌లో ఆడలేకపోవచ్చు' అని హెచ్చరించాడు.

## జ్వెరెవ్, స్వైటెక్ ముందంజ

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ ముంగిట.. మాడ్రిడ్ ఓపెన్ మట్టికోర్టు టెన్నిస్ అగ్రశ్రేణి క్రీడాకారులు దూసుకెళ్తున్నారు. పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) అలవోక విజయంతో ముందంజ వేయగా.. మహిళల సింగిల్స్‌లో టైటిల్ ఫేవరేట్ ఇగా స్వైటెక్ (పోలాండ్) వరుసగా రెండో విజయం నమోదు చేసింది. స్పెయిన్ ఆటగాడు రాబర్టో బటిస్టా ఆగట్‌పై అలెగ్జాండర్ జ్వెరెవ్ 6-2, 6-2తో వరుస సెట్లలో గెలుపొందాడు. 10 ఏస్‌లు, నాలుగు బ్రేక్ పాయింట్లు సాధించిన జ్వెరెవ్.. రాబర్టోను చిత్తు చేశాడు. రష్యా స్టార్ డానిల్ మెద్వదేవ్‌కు వాకోవర్ లభించింది. క్రోయేషియా ఆటగాడు లాస్లో ఫిట్‌నెస్ సమస్యలతో తప్పుకున్నాడు. మూడో సీడ్, అమెరికా ఆటగాడు టేలర్ ఫ్రిట్జ్ 6-1, 6-4తో క్రిస్టోఫర్ (ఆస్ట్రేలియా)పై ఏకపక్ష విజయం సాధించాడు. 5 ఏస్‌లు, నాలుగు బ్రేక్ పాయింట్లతో టేలర్ ఫ్రిట్జ్ అదరగొట్టాడు. గేల్ మోన్‌ఫిల్స్ సైతం వాకోవర్ ఇవ్వగా.. అండ్రీ రూబ్లెవ్ ముందంజ వేశాడు. మహిళల సింగిల్స్‌లో రెండో సీడ్ ఇగా స్వైటెక్ 4-6, 6-4, 6-2తో మూడు సెట్ల మ్యాచ్‌లో ఎలాపై పైచేయి సాధించింది. తొలి సెట్లో ఓడిన స్వైటెక్.. ఆ తర్వాత వరుస సెట్లలో పుంజుకుంది. అమెరికా క్రీడాకారి ణీలు కొకొ గాఫ్ 0-6, 6-2, 7-5తో, మడిసన్ కీస్ 6-4, 6-3తో మెరుపు విజయాలు నమోదు చేశారు. ఆరో సీడ్ జాస్మిన్ పావొలిన్ 6-1, 6-2తో బౌల్టర్‌పై వరుస సెట్లలో విజయం సాధించింది.




## జదీ తో ఓటమిని తట్టుకోలేక...




ఐపీఎల్ 2025 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ బలమైన ఆరంభానికి తెరదించుకుని ఇప్పుడు తీవ్ర ఒత్తిడిలో ఉంది. ఏప్రిల్ 24న బెంగళూరులో జరిగిన 42వ మ్యాచ్‌లో రాయల్స్ జట్టు ఆర్‌సిబి చేతిలో 11 పరుగుల తేడాతో ఓడిపోయింది. విజయం కోసం 206 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్, 8 ఓవర్లలోనే 99 పరుగులు చేసినప్పటికీ, చివరికి కేవలం 194/9 స్కోరు మాత్రమే చేసి పరాజయం పాలైంది. ఇది ఈ సీజన్‌లో రాజస్థాన్‌కు ఏడవ ఓటమి కావడం విశేషం, అలాగే వరుసగా ఐదవ పరాజయం కూడా కావడం వారి పరిస్థితిని మరింత దిగులుగా మార్చింది. ముఖ్యంగా, ఇది పరుగుల వేటలో వరుసగా మూడవ ఓటమి కావడంతో జట్టు తన పట్టును పూర్తిగా కోల్పోయినట్టు కనిపిస్తోంది. ఈ షాకింగ్ ఓటమి తర్వాత జట్టు సీఈఓ జేక్ లష్-మెక్‌క్రమ్ బెంగళూరులోని ఒక ప్రసిద్ధ మద్యం దుకాణం వైపు నడుచుకుంటూ వెళ్తుండగా కనిపించాడు. ఈ దృశ్యాన్ని ఓ అభిమాని కెమెరాలో బంధించి, "తన చింతలను తాగేందుకు వెళ్లాడు" అని సరదాగా వ్యాఖ్యానించాడు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతూ జట్టుపై ఉన్న ఒత్తిడిని ప్రదర్శిస్తోంది. మ్యాచ్ విషయానికి వస్తే, రాజస్థాన్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. కానీ ఆ నిర్ణయం ఫలితం ఇవ్వలేదు. విరాట్ కోహ్లీ మరియు దేవ్‌దత్ పడిక్కల్ అర్ధ సెంచరీలతో రన్‌ఫ్లో కొనసాగిస్తూ 205 పరుగులు చేశారు. బౌలర్లవైపు చూస్తే, రాయల్స్ దళం శ్రమించి కూడా ఆర్‌సిబి రన్‌ఫ్లోని అడ్డుకోలేకపోయింది. అనంతరం, రాయల్స్ బ్యాటింగ్‌కు దిగినపుడు ఓపెనర్ యశస్వి జైస్వాల్ 19 బంతుల్లో 49 పరుగులతో అద్భుత ఆరంభం ఇచ్చాడు. కానీ మరో ఓపెనర్ సూర్యవంశీ త్వరగా అవుటయ్యాడు. మొదటి ఎనిమిది ఓవర్లలో మ్యాచ్ రాజస్థాన్ చేతుల్లో ఉందనిపించింది, కానీ మిగతా బ్యాట్స్‌మెన్ జోష్ హాజిల్‌వుడ్ (4-33) మరియు కృనాల్ పాండ్యా (2-31) బౌలింగ్ ధాటికి నిలబడలేకపోయారు. ఇప్పటివరకు ఎనిమిది ఓటములతో రాజస్థాన్ రాయల్స్ పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉంది. ఇకపై జరిగే ప్రతి మ్యాచ్ వారికి మస్ట్ విన్ మ్యాచ్‌లుగా మారాయి. తదుపరి మ్యాచ్‌లో ఏప్రిల్ 28న గుజరాత్ టైటాన్స్‌ను ఎదుర్కొనబోతున్నారు. ఈ మ్యాచ్ జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో జరగనుంది. ఈ సమయంలో జట్టు మానసికంగా కూడా దెబ్బతిన్నందున, తదుపరి మ్యాచ్‌లో గెలిచి మళ్లీ పుంజుకోవాల్సిన అవసరం రాజస్థాన్ రాయల్స్‌పై తీవ్రంగా ఉంది.

## ప్రజా ఐక్యతను రక్షించడానికి కృషి



న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన క్రూరమైన ఉగ్రదాడిని సిఐటియు తీవ్రంగా ఖండించింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ దారుణమైన దాడి ఉగ్రవాదం నుంచి వచ్చే నిరంతర ముప్పును, శాంతి-సామరస్యంపై దాని వినాశకరమైన ప్రభావాన్ని స్పష్టంగా గుర్తు చేస్తోందని ఈ ప్రకటనలో సిఐటియు గుర్తు చేసింది. పర్యాటకులపై దాడి కారణంగా పర్యాటకం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన అనేక మంది శ్రామిక ప్రజల జీవనోపాధి నాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ దు:ఖ సమయంలో జమ్మూకాశ్మీర్ ప్రజలకు సిఐటియు సంఘీభావం ప్రకటించింది. భయంకరమైన, అనాగరిక నేరానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కేంద్రాన్ని సిఐటియు డిమాండ్ చేసింది. దాడి నేపథ్యంలో ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో ఉన్న జమ్మూకాశ్మీర్‌కు చెందిన విద్యార్థులు, వ్యాపారులు, కార్మికులపై విభజన శక్తులు బెదిరింపులు, వేధింపులకు పాల్పడుతున్నట్లు వస్తున్న వార్తలపై సిఐటియు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఉగ్రవాదుల హింసను కాశ్మీర్ సమాజం ఏకగ్రీవంగా ఖండించినా వారిని లక్ష్యంగా చేసుకుని దుర్మార్గపు ప్రచారం జరుగుతుందని సిఐటియు తెలిపింది. జమ్మూకాశ్మీర్ ప్రజలపై బెదిరింపులు, హింసాత్మక చర్యలు ఆమోద యోగ్యం కావని, విభజన శక్తులు చేసే ఇటువంటి దుష్ట కార్యకలాపాలు ఉగ్రవాదుల ఎజెండాకు మాత్రమే సహాయపడతాయని సిఐటియు హెచ్చరించింది. ఇటువంటి సమయంలో ప్రజల ఐక్యతను రక్షించడానికి, ఉగ్రవాదుల విధ్వంసక కార్యకలాపాలను ఎదుర్కొనడానికి కృషి చేయాలని సిఐటియు తన కార్యకర్తలు, సభ్యులు, కార్మికులు, సామాన్య ప్రజలకు పిలుపునిచ్చింది. అన్ని ప్రగతిశీల, ప్రజాస్వామ్య సంఘాలు అప్రమత్తంగా, ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చింది.

## చెన్నైపై సన్‌రైజర్స్ మెరుపు విజయం



సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపిఎల్18లో మూడో విజయం సాధించింది. పేలవ ఫామ్‌లో ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్‌పై శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. 155 పరుగుల స్వల్ప ఛేదనలో ఇషాన్ కిషన్ (44), నితీశ్ కుమార్ రెడ్డి (00) మెరువగా.. హర్షల్ పటేల్ (4/28) నాలుగు వికెట్ల ప్రదర్శనతో చెన్నై సూపర్‌కింగ్స్ తొలుత 154 పరుగులకు కుప్పకూలింది. ఈ విజయంతో ప్లేఆఫ్ ఆశలను హైదరాబాద్ సజీవంగా నిలుపుకొంది. అయితే తరువాత అన్ని మ్యాచ్‌ల్లోనూ హైదరాబాద్ విజయం సాధించాలి. కాగా, చెపాక్‌లో చెన్నైపై హైదరాబాద్ విజయం సాధించడం ఇదే మొదటి సారి. ఐపిఎల్ చరిత్రలో తొలిసారి ఇక్కడ సూపర్‌కింగ్స్‌పై విజయం సాధించింది. 155 పరుగుల ఊరించే లక్ష్యాన్ని 18.4 ఓవర్లలోనే ఛేదించింది. ఇషాన్ కిషన్ (44, 34 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) టాప్ ఆర్డర్‌లో కీలక ఇన్నింగ్స్ నమోదు చేయగా.. కామిందు మెండిస్ (32 నాటౌట్, 22 బంతుల్లో 3 ఫోర్లు), నితీశ్ కుమార్ రెడ్డి (19 నాటౌట్, 13 బంతుల్లో 2 ఫోర్లు) ఆరో వికెట్‌కు అజేయంగా 31 బంతుల్లోనే 49 పరుగులు జోడించారు. సన్‌రైజర్స్‌కు సీజన్లో మూడో విజయం అందించారు. ఓపెనర్లు అభిషేక్ శర్మ (0), ట్రావిశ్ హెడ్ (19, 16 బంతుల్లో 4 ఫోర్లు) సహా స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ (7, 8 బంతుల్లో 1 ఫోర్) నిరాశపరిచాడు. అనికెత్ వర్మ (19, 19 బంతుల్లో 2 సిక్స్‌లు) మంచి ఆరంభం అందుకున్నా.. ఆఖరు వరకు వికెట్ నిలుపుకోలేదు. సూపర్‌కింగ్స్ బౌలర్లలో స్పిన్నర్ నూర్ అహ్మద్ (2/42) కీలక వికెట్లతో ఆతిథ్య జట్టును రేసులో నిలిపినా.. స్వల్ప స్కోరును కాపాడుకునే క్రమంలో 15 పరుగులు ఎక్స్‌ట్రాల రూపంలో కోల్పోవటం చెన్నైకి దెబ్బతీసింది. అంతకుముందు, హర్షల్ పటేల్ (4/28) నాలుగు వికెట్లతో విజృంభించగా చెన్నై సూపర్‌కింగ్స్ 19.5 ఓవర్లలో 154 పరుగులకు కుప్పకూలింది. డెవాల్డ్ బ్రెవిస్ (42, 25 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు), ఆయుశ్ మాత్రె (30, 19 బంతుల్లో 6 ఫోర్లు) రాణించారు. షేక్ రషీద్ (0), శామ్ కరణ్ (9), శివం దూబె (12), ఎం.ఎస్ ధోని (6) నిరాశపరిచారు. ఈ సీజన్లో చెపాక్‌లో చెన్నైకి ఇది నాల్గో పరాజయం.

## అమ్మాయిలు.. రాణించండి



ఎఫ్ఐహెచ్ హాకీ లీగ్ స్వదేశీ అంచె పోటీల్లో మిశ్రమ ఫలితాలు సాధించిన హాకీ ఇండియా మహిళల జట్టు.. కంగారూ గడ్డపై కఠిన సవాల్‌కు సిద్ధమైంది. ఐదు మ్యాచుల సిరీస్‌లో పోటీపడేందుకు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన సలీమ టెటె సేన నేడు ఆస్ట్రేలియా-ఏతో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. శని, ఆదివారాల్లో ఆసీస్-ఏతో తలపడనున్న భారత్.. ఆ తర్వాత కంగారూ సీనియర్ జట్టుతో ఢకొట్టెనుంది. పెర్త్ హాకీ స్టేడియం భారత్, ఆసీస్ సవాల్‌కు వేదిక కానుంది. ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్‌లో మిశ్రమ ఫలితాలు వచ్చినా.. వరల్డ్ నం.1 నెదర్లాండ్స్‌పై షూటౌట్‌లో విజయం సాధించటం భారత మహిళల జట్టులో ఆత్మ విశ్వాసం రెట్టింపు చేసింది. 26 మందితో ఆసీస్ వెళ్లిన సలీమ సేన.. సిరీస్ విజయమే లక్ష్యంగా ఆడనుంది. కెప్టెన్ సలీమ టెటె, వైస్ కెప్టెన్ నవనీత్ కౌర్‌లు జట్టును ముందుండి నడిపించనున్నారు. యంగ్ డ్రాగ్‌ఫ్లికర్ దీపిక, ఉదిత సింగ్‌లపై ప్రధానంగా ఫోకస్ ఉండనుంది. భారత గోల్స్ వేటలో దీపిక, ఉదితలు కీలక పాత్ర పోషించనున్నారు. సీనియర్ గోల్ కీపర్ సవిత కెరీర్ 300వ మ్యాచ్ ఆడనుంది. ప్రత్యర్థిని నిలువరించటంలో సవిత అనుభవం భారత్‌కు ఉపయుక్తం కానుంది. తొలిసారి జాతీయ జట్టులోకి వచ్చిన జ్యోతి సింగ్, సుజాత కుజుర్, అజ్మీనా కుజుర్, పూజ యాదవ్, మహిమ టెటెలు ఈ సిరీస్‌లో అరంగ్రేటం చేసే అవకాశాలు ఉన్నాయి.


# శ్రీనిధి శెట్టికి భలే ఛాన్స్ దొరికింది



కెజిఎఫ్ తర్వాత సరైన అవకాశాలు రాక, వచ్చినా కోబ్రా లాంటివి ఆశించిన స్థాయిలో ఆడలేక ఇబ్బంది పడుతున్న శ్రీనిధి శెట్టికి హిట్ 3 రూపంలో భలే ఛాన్స్ దొరికింది. కథ ప్రకారం చూసుకుంటే తన పాత్రకు ప్రాధాన్యం ఉండొచ్చేమో కానీ కథ కోణంలో చూస్తే వయొలెన్స్ నిండిన ఇంత ఇంటెన్స్ డ్రామాలో ఆమెకు పెర్ఫార్మన్స్ పరంగా ఎక్కువ స్కోప్ దొరక్కపోయి ఉండొచ్చు. అయినా సరే ప్రమోషన్ల బాధ్యతను నానితో సమానంగా భుజాన వేసుకుని హైదరాబాద్ తో మొదలుపెట్టి ముంబై, కోచి, బెంగళూరు, చెన్నై అంటూ అడిగిన ప్రతి చోటికి వెళ్లి అడిగినన్ని ఇంటర్వ్యూలు చాలా ఓపికతో ఇస్తూ నానికి బరువు తగ్గించే పని చేస్తోంది. ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం ఏంటంటే శ్రీనిధి శెట్టిలో ఉన్న చలాకీతనం, కామెడీ టైమింగ్ అన్నీ హిట్ 3 ప్రమోషన్లలో బయట పడుతున్నాయి. పద్ధతైన చీరలు, కాస్ట్యూమ్స్ తో అలరించుకుని వస్తున్న తీరు, నానితో కెమిస్ట్రీ, యాంకర్లతో మెలుగుతున్న విధానం ఇవన్నీ ఫ్యాన్స్ ని ఆకట్టుకుంటున్నాయి. వీటికి తోడు హిందీ, తెలుగు, తమిళంలో అనర్గళంగా మాట్లాడుతున్న వైనం అభిమానులను మరింత దగ్గరగా చేస్తోంది. హిట్ 3 బ్లాక్ బస్టర్ అయితే ముందు పేరు వచ్చేది నాని, శైలేష్ కొలనుకి. ఆ తర్వాత విలన్ ఎవరనే దాన్ని బట్టి శ్రీనిధి శెట్టికి ఎంత క్రెడిట్ శాతం దక్కుతుందనేది మే 1 థియేటర్లలో చూశాక తేలుతుంది. అభినందించాల్సిన పాయింట్ మరొకటి ఉంది. చాలా ఓపికగా ఇన్నేసి ప్రమోషన్లలో హీరోయిన్లు పాల్గొనడం అరుదు. నాని హీరో కం నిర్మాత కాబట్టి ఎంత కష్టమైనా తనకు సంతోషంగానే ఉంటుంది. కానీ శ్రీనిధి శెట్టికి అలా కాదు. అయినా సరే ఇంత కమిట్ మెంట్ చూపించడం ఆకట్టుకుంటోంది.

# థియేటర్లో హిట్... మరి ఓటిటిలో..

థియేటర్లో వచ్చినప్పుడు ఎల్2 ఎంపురాన్ కు జరిగిన హడావుడి అంతా ఇంతా కాదు. వివాదాలు చుట్టుముట్టాయి. కేంద్ర అధికార పార్టీని ఇబ్బంది పెట్టేలా కొన్ని పాత్రలు, సన్నివేశాలు ఉన్నాయనే కాంట్రావర్సి రేగింది. ఒక మతాన్ని టార్గెట్ చేసుకున్నారని సామజిక కార్యకర్తలు భగ్గుమన్నారు. నిరసనలకు భయపడి మోహన్ లాల్ ఏకంగా క్షమాపణ చెప్పి, అబ్జెక్షన్ వచ్చిన వాటికి కత్తిరింపులు వేసి, క్యారెక్టర్ల పేరు మార్చారు. మూడు వందల కోట్లకు పైగా వసూలు చేసి మల్లువుడ్ టాప్ గ్రాసర్ గా నిలిచిందని ఇటీవలే ప్రకటన ఇచ్చారు. నెల రోజుల తర్వాత ఇటీవలే ఎల్2 ఎంపురాన్ ఓటిటి స్ట్రీమింగ్ కి తీసుకొచ్చారు. ఇంత రచ్చ జరిగినప్పుడు సహజంగానే డిజిటల్ లో చూసే జనాలు అధికంగా ఉంటారు. కానీ ఎల్2 ఎంపురాన్ కు అలాంటి స్పందన కనిపించడం లేదు. దీనికా ఇంత బిల్డప్ ఇచ్చారనే కామెంట్స్ ఎక్కువగా వినిపించాయి. ఈ సినిమా మలయాళంలో మాత్రమే బాగా ఆడింది. తెలుగుతో సహా ఇతర డబ్బింగ్ వెర్షన్లు డిజాస్టరయ్యాయి. ఇక్కడ పంపిణి చేసిన దిల్ రాజుకి ఏం మిగల్లేదు. కానీ ఎల్2 టీమ్ మాత్రం ప్రతి చోటా గొప్ప విజయం సాధించిందనే తరహాలో ప్రచారం చేసుకున్నారు. సాధారణంగా కేరళలో ఉన్న లేట్ ఓటిటికి ట్రెండ్ కి భిన్నంగా ఎల్2 ఇంత త్వరగా డిజిటల్ లోకి రావడం ఆశ్చర్యం కలిగించింది. ఇదంతా ఎలా ఉన్నా దర్శకుడు పృథ్విరాజ్ సుకుమారన్ మాత్రం ఎల్3 ది బిగినింగ్ తీస్తానని చెబుతున్నాడు. మోహన్ లాల్ కొడుకు ప్రణవ్ లాల్ ని హీరోగా పెట్టి లూసిఫర్ ఫ్లాష్ బ్యాక్ ని అందులో చూపించబోతున్నారు. ఎప్పుడు స్టార్ట్ అయ్యేది చెప్పలేదు కానీ వచ్చే ఏడాది ఉండొచ్చు.





# సమంత మాటల్లో అతడి గొప్పదనం

సమంత వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని ఉండొచ్చు. కొన్నేళ్లుగా ఆమె ఫిలిం కెరీర్ కూడా డౌన్ అయిపోయి ఉండొచ్చు. కానీ ఇండస్ట్రీలో ఆమెకు కొందరు గట్టి ఫ్రెండ్స్ ఉన్నారు. ఎలాంటి సమయంలో అయినా ఆమె కోసం వాళ్లు నిలబడతారు. ఓవైపు నాగచైతన్య నుంచి విడాకులు.. మరోవైపు మయోసైటిస్‌తో పోరాటం.. ఇలా సమంత వ్యక్తిగత జీవితంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నపుడు ఆ స్నేహితులే ఆమెకు అండగా నిలిచారు. అలాంటి స్నేహితుల్లో రాహుల్ రవీంద్రన్ ఒకడు. గాయని చిన్మయి సమంతకు క్లోజ్ ఫ్రెండ్ అన్న సంగతి తెలిసిందే. చిన్మయిని పెళ్లాడిన రాహుల్ సైతం సమంతకు క్లోజే. వీళ్లిద్దరూ కలిసి కొన్ని చిత్రాలకు పని చేశారు కూడా. రాహుల్ తన కోసం ఎంత బలంగా నిలబడతాడో చెన్నైలో జరిగిన ఒక అవార్డుల వేడుకలో ప్రత్యేకంగా ప్రస్తావించింది సమంత. “నాకు ఆరోగ్యం బాగా లేనపుడు రాహుల్ నా వెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. అతను నాకు నా స్నేహితుడా.. సోదరుడా.. కుటుంబ సభ్యుడా.. రక్త సంబంధీకుడా అన్నది చెప్పలేను” అని సమంత చెప్పుకొచ్చింది. ఈ వేడుకలో రాహుల్ సైతం పాల్గొన్నాడు. సోషల్ మీడియాలో సమంత మీద జరిగే ట్రోలింగ్‌ను తిప్పి కొట్టడంలో చిన్మయి, రాహుల్ ముందుంటారన్న సంగతి తెలిసిందే.

# ప్రభాస్ కల్కి... శ్రద్ధ శ్రీనాథ్ కలియుగమ్



న్యాచురల్ స్టార్ నాని జెర్సీతో తెలుగులో పేరు సంపాదించుకున్న హీరోయిన్ శ్రద్ధ శ్రీనాథ్‌కు తర్వాత అవకాశాలు పెద్ద మోతాదులో రాలేదు. కృష్ణ అండ్ హిజ్ లీల లాంటివి కొంచెం ఇమేజ్ తెచ్చినప్పటికీ సరైన బ్రేక్ రాకపోవడంతో చాలా త్వరగానే వెంకటేష్ లాంటి సీనియర్ హీరోకు జోడిగా నటించాల్సి వచ్చింది. అయితే సైంధవ్ ఆశించిన ఫలితం ఇవ్వలేకపోయింది. అందుకే మెకానిక్ రాకీ, డాకు మహారాజ్ లో సపోర్టింగ్ రోల్స్ కు సైతం ఎస్ చెప్పింది. చాలా సంవత్సరాల తర్వాత తనో ప్రధాన పాత్రలో ఒక ప్యాన్ ఇండియా మూవీ వస్తోంది. అదే కలియుగమ్ 2064. వచ్చే మే 9 విడుదలకు రెడీ అవుతోంది. ఇవాళ ట్రైలర్ వచ్చింది. రెండు నిమిషాల వీడియోలో కథ దేని దేని గురించో చెప్పారు. 2064 సంవత్సరంలో ప్రపంచం మొత్తం అంతరించిపోయి అతి కొద్ది మానవాళి మిగులుతుంది. తిండి, బట్ట అపురూపంగా మారిపోయి వాటి కోసం యుద్ధాలు, హత్యలు చేసే పరిస్థితులు తలెత్తుతాయి. అలాంటి స్మశాన వైరాగ్యం ఉన్న చోట శ్రద్ధ శ్రీనాథ్, కిషోర్ చిక్కుకుంటారు. సాటివాళ్ళ కోసం ఏదైనా తీసుకెళదామనే పోరాటంలో కొత్త శక్తులతో తలపడాల్సి వస్తుంది. అదేంటో స్క్రీన్ మీద చూడాలి. కల్కి 2898 ఏడికి దీనికి కథ పరంగా సంబంధం తక్కువే అయినా కొన్ని సారూప్యతలు కనిపిస్తున్నాయి. రెండు కలియుగం చివరి అంకాన్ని అంటే భవిష్యత్తుని ఆధారంగా చేసుకున్నావే. కాకపోతే కల్కిలో తెరనిండా ఆరిస్టులు ఉంటే కలియుగమ్ లో తక్కువ క్యాస్టింగ్ కనిపిస్తోంది. విజువల్ ఎఫెక్ట్స్, హాలీవుడ్ తరహాలో నో మ్యాన్స్ ల్యాండ్ వాతావరణం అన్నీ డిఫరెంట్ గా ఉన్నాయి.

# పవన్ తప్పుకున్నాడు-శ్రీవిష్ణు తగులుకున్నాడు

బాక్సాఫీస్ పరంగా మే 9 చాలా మంచి డేట్. గ్యాంగ్ లీడర్, జగదేకవీరుడు అతిలోకసుందరి, మహానటి, మహర్షి లాంటి ఎన్నో బ్లాక్ బస్టర్స్ ఈ తేదీకి వచ్చి సంచలన వసూళ్లు అందుకున్నాయి. సెంటిమెంట్ పరంగానూ ఫ్యాన్స్ దీన్ని స్పెషల్ గా ఫీలవుతారు. అందుకే హరిహర వీరమల్లు ముందు దీన్ని లాక్ చేసుకున్నప్పుడు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ చాలా హ్యాపీగా ఫీలయ్యారు. కానీ వాళ్ళ అనుమానానికి తగ్గట్టు అది మరోసారి వాయిదా పడటం, ఆ స్లాట్ మీద ఒక్కొకరుగా కన్నేయడం మొదలుపెట్టారు. ముందు సమంతా నిర్మాతగా రూపొందిన శుభం, తర్వాత శ్రద్ధ శ్రీనాథ్ లీడ్ రోల్ పోషించిన కలియుగమ్ 2064 ప్రకటన ఇచ్చాయి. తాజాగా శ్రీవిష్ణు ఈ లిస్టులోకి వచ్చాడు. గీతా ఆర్ట్స్ సమర్పణలో రూపొందిన ‘సింగిల్’ని మే 9 రిలీజ్ చేయబోతున్నట్టు అధికారికంగా ప్రకటించారు. ఈ మధ్య ట్రెండ్ గా మారిపోయిన వీడియో ప్రోమో తరహాలో దీనికి కూడా కట్ చేయించి దాంట్లో అల్లు అరవింద్ ని భాగస్వామిని చేసి మరీ లాంఛనం పూర్తి చేశారు. కార్తీక్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ లవ్ కామెడీ ఎంటర్ టైనర్ లో కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లు నటించారు. సింగల్ గా ఉండాలి, పెళ్లి చేసుకోకుండా ఎంజాయ్ చేయాలనే కుర్రాడి జీవితంలో జరిగే సంఘటనల ఆధారంగా పూర్తి హాస్య చిత్రంగా దీన్ని రూపొందించినట్టు ఇన్ సైడ్ టాక్ ఉంది. గత ఏడాది శ్రీవిష్ణు ప్రయోగాత్మకంగా స్వాగ్ ట్రై చేసి చేదు ఫలితం అందుకున్నాడు. ఈసారి సింగల్ లో ఎలాంటి పొరపాటు జరగదట. పిల్లలు, యూత్ అందరూ సెలవులను ఎంజాయ్ చేస్తున్నారు.



# రెట్రో ప్రయాణం అంత ఈజీ కాదు



మే 1 వచ్చేస్తోంది. అందరి చూపు నాని హిట్ 3 ది థర్డ్ కేస్ మీదే ఉంది. అంచనాలకు తగ్గట్టే జరుగుతున్న ప్రమోషన్లు ఆడియన్స్ లో ఆసక్తిని పెంచుతున్నాయి. ఇప్పటిదాకా ఒకే ట్రైలర్ తో సరిపెట్టిన దర్శకుడు శైలేష్ కొలను అన్ని సర్ప్రైజ్ లు థియేటర్లో చూడమని ఊరిస్తున్నాడు. ఇదిలా ఉండగా అదే రోజు వస్తున్న సూర్య రెట్రోకి బజ్ అంతగా లేకపోవడం అభిమానులను టెన్షన్ పెడుతోంది. ముఖ్యంగా ట్రైలర్ వల్ల కొంచెం అయోమయం కలగడం మాస్ వర్గాల్లో హైప్ తగ్గించింది. కంగువ డిజాస్టర్ ఎఫెక్ట్ స్పష్టంగా కనిపిస్తోంది. ఒకవేళ నాని కనక రేసులో లేకపోయి ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదేమో కానీ ఇప్పుడలా కాదు. రెట్రోని డిస్ట్రిబ్యూట్ చేస్తున్న సితార సంస్థ ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం తమ కింగ్ డమ్ హీరో విజయ్ దేవరకొండని గెస్టుగా తీసుకొస్తోంది. ఈ వేడుకలో ఏమైనా మెరుపులు ఉంటాయేమో చూడాలి. దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ గత సినిమా జిగర్ తండా డబుల్ ఎక్స్ తెలుగులో ఆడలేదు. యావరేజ్ అయినా ఏమో అనుకోవచ్చు కానీ డిజాస్టర్ కొట్టింది. అంతకు ముందు మహాన్ ఓటిటిలో వచ్చింది. జగమే తంతిరంకు పూర్ కంటెంట్ అంటూ విమర్శలు వచ్చి పడ్డాయి. పేట ఒక్కటే డీసెంట్ గా ఆడింది. దీంతో రెట్రోకి టాలీవుడ్ లో డైరెక్టర్ బ్రాండ్ పని చేయడం లేదు. మొత్తం బరువు సూర్య మీదే పడుతోంది. బిజినెస్ కి కూడా అతనే కీలకం. హిట్ 3 కనక హిట్ టాక్ తెచ్చుకుంటే రెట్రోకి ఇబ్బందులు తప్పవు. అసలే మండే ఎండల్లో జనం ఆచితూచి థియేటర్లకు వస్తున్నారు.

# సహానానికి పరీక్ష పెట్టే వజ్రాల దొంగ

థియేటర్ రిలీజ్ కావాల్సినంత బిల్డప్ ఉన్న సినిమా ఓటిటిలో వస్తే అంతకంటే ఫ్యాన్స్ కోరుకునేది ఏముంటుంది. అందులోనూ ఫైటర్ దర్శకుడు సిద్దార్థ్ ఆనంద్ ప్రొడక్షన్ అంటే ఎక్స్ పెక్టేషన్లు ఓ రేంజ్ లో ఉంటాయి. సైఫ్ అలీ ఖాన్ జ్యువెల్ థీఫ్ మీద అలాంటి అంచనాలే నెలకొన్నాయి. పాతాల్ లోక్ ఫేమ్ జయదీప్ ఆహ్లావత్ మరో ప్రధాన పోషించిన ఈ హీస్ట్ డ్రామా తాజాగా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు వచ్చింది. దీనికి రాబీ గ్రేవాల్, కూకీ గులాటి సంయుక్తంగా దర్శకత్వం వహించారు. బడ్జెట్ భారీగానే ఖర్చు పెట్టారు. అయితే విడుదలైన కొద్ది గంటల్లోనే జ్యువెల్ థీఫ్ చూసిన అభిమానులు తలంటడం మొదలుపెట్టారు. ఎందుకయ్యా అంటే కంటెంట్ అంత అత్తెసరుగా ఉంది కాబట్టి. ముందు కథేంటో చూద్దాం. వజ్రాల దొంగగా పేరొందిన రెహాన్ రాయ్ (సైఫ్ అలీ ఖాన్) ప్రపంచమంతా చక్కర్లు కొడుతూ ఉంటాడు. బయటికి పెద్ద మనిషిలా కనిపించే రంజన్ (ప్రదీప్ ఆహ్లావత్) వల్ల రెహాన్ తండ్రి సమస్యలో ఇరుక్కుంటాడు. ఆయన్ని బయట పడేసేందుకు ముంబై మ్యూజియంలో ఉన్న 500 వందల కోట్ల డైమండ్ దొంగతనం ఒప్పుకుంటాడు. టాస్క్ ఫోర్స్ ఆఫీసర్ విక్రమ్ (కునాల్ కపూర్) నుంచి తప్పించుకుని ఈ మిషన్ ని రెహాన్ ఎలా పూర్తి చేశాడనేది అసలు స్టోరీ. ఎప్పుడో ఎనభై తొంబై దశకం నాటి స్టోరీలా అనిపిస్తుంది కదూ. ట్రీట్ మెంట్ కూడా అలాగే ఉంటుంది. దేవానంద్ క్లాసిక్ టైటిల్ పెట్టుకున్నా క్యాస్టింగ్ కు తగ్గ సెటప్, ఖర్చు సినిమాలో లేకపోవడంతో పాటు రొటీన్ అనిపించే కథనంతో జ్యువెల్ థీఫ్ ఓపికకు పెద్ద పరీక్ష పెడుతుంది.

